నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 08, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు






# తాయిలాల పంపిణీకి.. తయార్!

ప్రారంభమైన ప్రలోభాలు విందు రాజకీయం షురూ

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నజర్

జిల్లాలో 5 లెక్కింపు కేంద్రాలు

ఫిర్యాదులకు అందుబాటులో టీ పోల్ యాప్

కలెక్టరేట్లో ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ సెల్

జోరందుకున్న ప్రచారం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో పాటు తాయిలాలు పంపిణీకి తయారవుతున్నారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపు తిప్పుకొని ఓట్లు వేసేలా విందు రాజకీయాలకు తెరలేపడంతోపాటు ప్రలోభాల పర్వాన్ని ప్రారంభించారు. సూర్యాపేట జిల్లాలో కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీల పరిధిలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్రచారంలో పాల్గొన్న వారికి ఉదయం టిఫిన్ మొదలుకొని రాత్రి భోజనం వరకు అయ్యే ఖర్చులు అభ్యర్థులే భరిస్తున్నారు. అంతేకాకుండా ప్రచారం చేసినందుకు గాను కొంత మొత్తంలో కూలి కింద పైకాన్ని అందజేస్తున్నారు. అంతేకాకుండా ప్రచార సమయం ముగియ వస్తుండడంతో తాయిలాలు కూడా అందించేందుకు సిద్ధమవుతున్నారు.

ఓటర్లను గుర్తిస్తూ తాయిలాలు పంపిణీకి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మహిళ ఓటర్లకు చీరలను పంపిణీ చేసేందుకు వివరాలు సేకరిస్తున్నారు. విందులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేకంగా కొంతమందికి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే మద్యం పంపిణీ కొనసాగుతుండగా ఇక పోలింగ్కు ముందు రోజు డబ్బులు సైతం పంపిణీ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఒక ప్రణాళిక ప్రకారం విందు రాజకీయాలకు ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు చేపట్టారు. సూర్యాపేట జిల్లాలోని

2 లో..



2 లో..

# చివరి మజిలీ కూడా కష్టాలే

వైకుంఠ దామాలే వ్యథా కథలు

ప్రజాధనం... దుస్థితి దహనం

స్మశానాల్లో సౌకర్యాల శవపేటి

వాగులు ,వంకల్లో దహన సంస్కారనాలు

ఆనువు గాని చోట నిర్మాణాలు

లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం

మరమ్మతులు నోచుకోని వైకుంఠధామాలు

సమస్యల వేదికలుగా మారిన స్మశాన వాటికలు

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త :**
గౌరవప్రదమైన అంత్యక్రియలే లక్ష్యంగా ప్రభుత్వ నిధులతో నిర్మించిన స్మశాన వాటికలు, వైకుంఠధామాలు నేడు ప్రజల ఆవేదనకు అద్దం పడుతున్నాయి. కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినా, నిర్వహణ లోపాలు, పర్యవేక్షణలేమితో ఇవి సమస్యల కేంద్రాలుగా మారాయి. చివరి మజిలీకి చేరే సమయంలో కూడా కుటుంబాలు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 1782 గ్రామపంచాయతీల్లో ప్రభుత్వం లక్షల రూపాయలతో నిర్మించిన స్మశాన వాటికలు నేడు సమస్యల వేదికగా మారి వెక్కిరిస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆఖరి మజిలీ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించాలనే ఆశయముతో ఒక్కొక్క గ్రామపంచాయతీ పరిధిలో సుమారు రూ.10 నుంచి 15 లక్షల వ్యయంతో ఉపాది హామీ పథకం కింద వైకుంఠధామాలను నిర్మించింది. ఎంతో మహోన్నత



2 లో..

# ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ కేంద్రాలను అకస్మిక తనిఖీ

ఎన్నికల సమయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

పోలీస్ శాఖ ఎన్నికల కేంద్రాల వద్ద భారీ బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**దేవరకొండ (పెద్ద అడిశర్లపల్లి)07 ఫిబ్రవరి ప్రభాతవార్త**
మునిసిపల్ ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగుతున్న పోలింగ్ బూత్‌ను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తనిఖీ చేశారు. శనివారం నాడు ఆయన దేవరకొండ మున్సిపాలిటీలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.పోలింగ్ ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల నిబంధనల అమలు తీరును పరిశీలించారు. పోలింగ్ అధికారులు, సిబ్బందితో

## తాయిలాలు పంపిణీకి తయార్!

### మొదటి పేజీ తరువాయి..

ఐదు మున్సిపాలిటీల పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై అధికారులు నజర్ పెట్టారు. ఐదు మున్సిపాలిటీలలో 372 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 81 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఈ కేంద్రాల పరిధిలో ముందుగా వలువురిని బైండోవర్ చేశారు. బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సూర్యాపేటలో 48 వార్డులు ఉండగా 165 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 37 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలో 35 వార్డులకు 91 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 32 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. హుజూర్నగర్ మున్సిపాలిటీలో 28 వార్డులకు 56 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి నాలుగు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులకు 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఐదు సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో 15 వార్డులకు 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి మూడు సమస్య ఆత్మక కేంద్రాలుగా గుర్తించారు. ఈనెల 11న పోలింగ్ జరుగుతుంది. 13న కౌంటింగ్ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలో ఐదు లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐదు మున్సిపాలిటీల ఓట్లను సూర్యాపేటలోని లెక్కిస్తారు. బ్యాలెట్ పెట్టెలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచనున్నారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు సంబంధించి ఓట్లను సూర్యాపేట ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో లెక్కిస్తారు. కౌంటింగ్ కు అధికారులు సిబ్బందిని నియమించే పనిలో ఉన్నారు. ప్రతి టేబుల్ పై ఓట్ల లెక్కింపు ఎలా చేపడుతున్నారో పరిశీలించేందుకు సూక్ష్మ పరిశీలకులను నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే ఫిర్యాదులు చేసే విధంగా ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ అందుబాటులో ఉంచారు. ఈ సెల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఫిర్యాదులకు వెంటనే అధికార యంత్రాంగం స్పందించేలా చర్యలు తీసుకున్నారు. అధికార యంత్రాంగం మూడు షిఫ్టులుగా విభజించి షిఫ్ట్ కు ఒక్కో ఉద్యోగి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన వారిపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్లో ఈ కేంద్రము 24 గంటలు అందుబాటులో ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. అంతేకాకుండా టీ పోల్ యాప్ ను కూడా ప్రవేశపెట్టారు. ఫిర్యాదులను ఈ యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఎన్నికల కమిషన్ ఫిర్యాదులను స్వీకరించి జిల్లా స్థాయి అధికారులకు పంపించగా వెంటనే స్థానిక అధికారులు చర్యలు తీసుకుంటారు. కలెక్టరేట్లో ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి మొబైల్ నెంబర్ 62814 92368 అందుబాటులో ఉంచారు. ఫిర్యాదులను ఈ మొబైల్ నెంబరు కూడా తెలియపరచవచ్చు. సూర్యాపేట జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో మహిళలు అధిక స్థానాలలో పోటీ చేస్తున్నారు. 141 వార్డులు ఉన్నాయి. నాలుగు వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 137 వార్డులలో 615 మంది పోటీలో ఉన్నారు. ఇందులో 303 మంది మహిళలు పోటీలో ఉన్నారు. 50 శాతం రిజర్వేషన్లలో భాగంగా 141 వార్డుల్లో మహిళలకు 69 స్థానాలు కేటాయించారు. ఏకగ్రీవమైన నాలుగు వార్డులు కూడా మహిళలే ఉన్నారు. మిగిలిన 65 చోట్ల 271 మంది మహిళలు పోటీలో నిలిచారు. అదేవిధంగా జనరల్ స్థానాలు 72 వార్డుల్లో ఉండగా 32 మంది మహిళలు పోటీలో ఉన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులకు 264 మంది పోటీలో ఉండగా ఇందులో 136 మంది మహిళలు ఉన్నారు. హుజూర్నగర్ లో 25 వార్డుల్లో 52 మంది మహిళలు తిరుమలగిరిలో 15 వార్డుల్లో 27 మంది మహిళలు నేరేడుచర్లలో 15 వార్డుల్లో 26 మంది మహిళలు పోటీలో ఉన్నారు. కోదాడలో 35 వార్డుల్లో 130 మంది పోటీలో ఉండగా ఇందులో 66 మంది మహిళలు ఉన్నారు. ప్రచార గడువు దగ్గర పడుతుండడంతో వివిధ పార్టీల అభ్యర్థులంతా ప్రచార పర్వంలో మునిగి తేలుతున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో స్మార్ట్ ప్రచారం కూడా జరుగుతుంది. సామాజిక మాధ్యమాల్లో కూడా ప్రచారాన్ని చేపట్టారు. ప్రసంగాలు, హామీలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. క్షణంలో ఓటర్ల దగ్గరకు సమాచారం చేరుతుంది. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లో నిత్యం పోస్టులు పెడుతూ ప్రచారాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఈ పోస్టులు చేసేందుకు కొంతమందిని ప్రత్యేకంగా అభ్యర్థులు నియమించుకున్నారు. కాగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో 8వ వార్డు కౌన్సిలర్ గా 83 సంవత్సరాల వృద్ధురాలు దొండపాటి కాంతమ్మ భారత రాష్ట్ర సమితి నుండి పోటీ చేస్తున్నారు. రైతు కుటుంబానికి చెందిన కాంతమ్మ కు అందరితో మంచి పరిచయాలు ఉన్నాయి. ఆమె కుటుంబము రాజకీయ నేపథ్యం కలిగి ఉండటంతో వృద్ధురాలిని పోటీలో నిలిపారు. వివిధ రాజకీయ పక్షాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా పార్టీల అధ్యక్షులు, ప్రముఖ నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు.



## ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ను వినియోగించుకోవాలి

### మొదటి పేజీ తరువాయి..

మాట్లాడి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానం సక్రమంగా జరుగుతున్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ బాక్స్ లను హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఓటర్ లిస్ట్ చెక్ చేశారా? సీరియల్ నెంబర్ చూసుకున్నారా? ఫారం 12 చూస్తున్నారా? వార్డులో ఎంతమంది ఓటర్లు ఉన్నారో చెక్ చేసుకోండి? ఐడి ప్రూఫ్ తో పోస్టల్ ఓటింగ్ ప్రారంభంలో ఏజెంట్ సంతకం స్వీకరించి వీడియోగ్రఫీ చేయించాలని చెప్పారు. ఓటింగ్ ముగిసిన తర్వాత మళ్లీ సంతకం చేయించుకొని వీడియోగ్రఫీ తీయించాలన్నారు. మొదటిగా ఓటు వేసే వారి దగ్గర ఐడి ఎపిక్ కార్డు వెరిఫికేషన్ చేసుకుని పోలింగ్ స్టేషన్లో రిజిస్టర్ లో ఆర్ ఓ సంతకం చేయాలని. ప్రతి ఆర్ ఓ దగ్గర ఓటర్ లిస్టు పిబి రిజిస్ట్రేషన్ తప్పకుండా ఉండాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రతి ఓటు విలువైనదని గుర్తించి అత్యంత జాగ్రత్తతో విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా నిర్లక్ష్యం ఉండకూడదని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పోలింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. అవసరమైన భద్రతా చర్యలు తీసుకొని, ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం డి ఆర్ సి సెంటర్ ఏర్పాట్లపై ఆర్డీవోతో డిఎస్పీతో సమీక్ష చేశారు. డి ఆర్ సి సెంటర్ దగ్గర అన్ని ఏర్పాట్లు చేయాలని, జోనల్ ఆఫీసర్ వారిగా స్టాఫ్ హాజరు, భోజనశాలలు, మూత్రశాలలు, డ్రింకింగ్ వాటర్ సౌకర్యాలు కల్పించాలని, రిజర్వ్ స్టాఫ్ ని ఏర్పాటు చేసుకోవాలని, మైక్రోఅబ్జర్వేలు పోలింగ్ వైజ్ మూడవ రాండమైజేషన్ ప్రకారం పోలింగ్ సిబ్బంది ని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, డి.ఎస్.పి శ్రీనివాసరావు, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్రావు, సీఐ వెంకట్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రాజు కలెక్టర్ వెంట ఉన్నారు.

## వార్డుల అభివృద్ధికి నిజాయితీ నాయకులే అవసరం

### కలెక్టర్ ఎం.హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:**

మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే ప్రజల కోసం పని చేసే నిజాయితీ గల నాయకులను వార్డుల నుంచి ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ఓటు హక్కుపై అవగాహన కల్పించే స్వీప్ కార్యక్రమాలు శనివారం నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాలు యాదగిరిగుట్ట, భువనగిరి, ఆలేరు, మోత్కూర్, పోచంపల్లి, చౌటుప్పల్ మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించామని తెలిపారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో డీఆర్డీఓ నాగిరెడ్డి, భువనగిరి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, ఆలేరు మున్సిపాలిటీలో ఆర్డీవో కృష్ణారెడ్డి, మోత్కూర్ మున్సిపాలిటీలో అడిషనల్ డీఆర్డీఓ సురేష్, పోచంపల్లి మున్సిపాలిటీలో తహసిల్దార్ శ్రీనివాస్, కమిషనర్ అంజన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. తమ ఓటును డబ్బుకు, మద్యానికి, గిఫ్టులకు, బిర్యానీ లేదా ఇతర ప్రలోభాలకు అమ్ముకోకుండా, నిజాయితీ గల మంచి వార్డు సభ్యుడిని ఎంచుకుంటామని ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని, ఓటరుగా నమోదు అయిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని కలెక్టర్ సూచించారు. ఓటు హక్కుపై అవగాహన ర్యాలీలు, కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు వస్తుందని తెలిపారు. ఇప్పటి విద్యార్థులే రేపటి ఓటర్లు అవుతారని, చిన్న వయస్సు నుంచే ఓటు విలువను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డబ్బు, మద్యం, కానుకల ఆశతో ఓటు వేస్తే ఎన్నికల తర్వాత గెలిచిన అభ్యర్థిని వార్డు అభివృద్ధిపై ప్రశ్నించే హక్కును మనమే కోల్పోతామని హెచ్చరించారు. అవసర సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండే, వార్డు అభివృద్ధికి పనిచేసే వ్యక్తికే ఓటు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో "మా ఓటును అమ్ముకోము – స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకుంటాం" అనే నినాదంతో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## చివరి మజిలీ కూడా కష్టాలే

### మొదటి పేజీ తరువాయి..

లక్ష్యంతో వైకుంఠధామాలు అనేక గ్రామాలు మౌలిక సదుపాయాల కల్పనకు నోచుకోక అవి నేడు నిరుపేయంగా గ్రామ చివర్లో దర్శనమివ్వాల్సిన దుస్థితి కనిపిస్తుంది. లక్షల రూపాయల తో నిర్మించిన స్మశాన వాటికల్లో పూర్తిస్థాయిలో మరమ్మతు పనులు చేపట్టకుండానే కొన్ని గ్రామపంచాయతీల్లో చేతుల్లో దులుపుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కనీసం స్నానాలు చేసుకోవడానికి నిర్మించిన గదులకు దోర్లు, కిటికీలు లేకపోవడం ఒక ఎత్తైతే నీటి సౌకర్యం కల్పించకపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకొని బాధిత కుటుంబాలు స్నానాలు చేస్తున్న సంఘటనలుగా కో కొల్లలుగా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలు ఉన్నప్పటికీ సుమారుగా 400 పైచిలుకు గ్రామాల్లో స్మశానాలను నిర్మించారు. ప్రధానంగా జిల్లాలోని మున్సిపాలిటీ కేంద్రాల్లో లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన నిర్మాణాల సైతం అసంపూర్తిగానే ఆగిపోయినాయి. భూదాన్ పోచంపల్లి, మోత్కూర్ ,ఆలేరు మున్సిపాలిటీ కేంద్రాల్లో వైకుంఠధామాల నిర్మాణాలు అసంపూర్తిగానే అర్ధాంతరంగానే ఆగిపోయినాయి.

**వాగులు,వంకల మధ్యే అంత్యక్రియలు...**

జిల్లాలోని అనేక గ్రామాల్లో స్మశాన వాటికలకు సరైన రహదారులు, డ్రైనేజీ సదుపాయాలు లేకపోవడంతో వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. వరద నీటితో నిండిన వాగులు, వంకల మధ్యే దహన సంస్కారాలు నిర్వహించాల్సి వస్తోంది. మృతదేహాలను మోసుకుంటూ వెళ్లేందుకు కూడా సరైన మార్గాలు



లేక, కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అనువులేని చోట్ల నిర్మాణాలు...**

సర్వేలు, స్థల అనుకూలతను పరిగణలోకి తీసుకోకుండా స్మశాన వాటికలను నిర్మించిన ఘటనలు జిల్లావ్యాప్తంగా కనిపిస్తున్నాయి. వరద ముంపు ప్రాంతాల్లో, తక్కువ విస్తీర్ణం ఉన్న చోట్ల నిర్మాణాలు చేపట్టడంతో కొద్ది కాలానికే గోడలు పగుళ్లు తీస్తున్నాయి. కొన్నిచోట్ల చితిమంటల వేదికలు వాడుకలోకి రాకముందే శిథిలావస్థకు చేరుకున్నాయి.

**లక్షల రూపాయల ప్రజాధనం వృథా...**

ఒక్కో స్మశాన వాటిక నిర్మాణానికి లక్షల రూపాయలు వెచ్చించినప్పటికీ, మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్లు పనిచేయని పరిస్థితి ఉంది. నీటి ట్యాంకులు ఉన్నా సరఫరా లేదు, టాయిలెట్లు తాళాలు వేసి మూసివేశారు. కొన్నిచోట్ల నిర్మాణ సామగ్రి మాయం కావడం, నాణ్యత లేని పనులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**మరమ్మతులు లేక మగ్గుతున్న వైకుంఠధామాలు...**

పగిలిన పైకప్పులు, పెరిగిపోయిన పొదలు, పాడైపోయిన చుట్టుగోడలు.. ఇవన్నీ మరమ్మతుల కోసం ఎదురు చూస్తున్న దృశ్యాలే. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల మధ్య బాధ్యతల స్పష్టత లేకపోవడం వల్ల "ఎవరు చూసుకోవాలి?" అన్న ప్రశ్నకు సమాధానం కనిపించడం లేదు. ఫలితంగా సమస్యలు ఏళ్ల తరబడి అలాగే నిలిచిపోతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో హామీలు ఇస్తున్నా, ఆ తరువాత స్మశాన వాటికల వైపు దృష్టి సారించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామసభల్లో సమస్యలు లేవనెత్తినా, నిధుల కొరత పేరుతో ఫైళ్లు తిరుగుతున్నాయే తప్ప, పనులు ముందుకు సాగడం లేదు.

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం...**

పంచాయతీ, మున్సిపల్, జిల్లా స్థాయి అధికారుల తనిఖీలు కాగితాలకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితిని అధ్యయనం చేసి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉండటం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.

**గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం...**

అంత్యక్రియల సమయంలో గౌరవం, సౌకర్యాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యం అమలులో మాత్రం గాడి తప్పుతోంది. స్మశాన వాటికల నిర్వహణకు ప్రత్యేక నిధులు, స్పష్టమైన బాధ్యతలు కేటాయించకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. వరద ముంపు ప్రాంతాల్లో ఉన్న వాటిని ప్రత్యామ్నాయ స్థలాలకు మార్పు చేయకుండా, నిర్వహణకు ప్రత్యేక నిధులు లేకపోవడం, చివరి మజిలీ కూడా కష్టాలే అన్న పరిస్థితి ఎప్పుడు మారుతుందోనన్న ప్రశ్న జిల్లావ్యాప్తంగా మారుమోగుతోంది.

# భార్య వివాహేతర సంబంధం మనస్థాపంతో భర్త ఆత్మహత్య

హైదరాబాద్‌లో పనిచేస్తున్న భర్త, గ్రామంలో వీఏఏగా భార్య
ప్రభుత్వ ఉపాధ్యాయుడితో వివాహేతర సంబంధం ఆరోపణలు
పెద్దల సమక్షంలో పలుమార్లు హెచ్చరికలు
ప్రత్యక్షంగా చూసిన ఘటనతో తీవ్ర మనోవేదన
ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య
చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి
తమ్ముడి ఫిర్యాదుతో కేసు నమోదు రజిత,
హాథీరామ్‌లపై పోలీసుల విచారణ
నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



**మర్రిగూడ, ఫిబ్రవరి 07: ప్రభాతవార్త** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం చర్లగూడ ప్రాజెక్టు ముంపు గ్రామమైన వెంకెపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకెపల్లి తండాలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. భార్య వివాహేతర సంబంధం కారణంగా మనస్థాపానికి గురైన భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. మర్రిగూడ పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన జటావత్ బాలాజీ (35), రజిత దంపతులు వెంకెపల్లితండాలో నివాసం ఉంటున్నారు. వీరికి ఒక కుమార్తె దీక్ష, కుమారుడు చరణ్ ఉన్నారు. రజిత స్థానికంగా వీఏఏగా విధులు నిర్వహిస్తుండగా, బాలాజీ హైదరాబాద్‌లో టాక్సీ నడుపుతూ అప్పుడప్పుడు గ్రామానికి వచ్చేవాడు. ఈ క్రమంలో రజితకు అదే తండాకు చెందిన వరుసకు మరిది అయిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జటావత్ హాథీరామ్‌తో గత కొన్ని నెలలుగా వివాహేతర సంబంధం ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై గతంలో రెండు, మూడు సార్లు పెద్దల సమక్షంలో హెచ్చరికలు చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సంబంధానికి సంబంధించిన అంశాన్ని బాలాజీ ప్రత్యక్షంగా చూడటంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలాజీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం గమనించిన కుమారుడు చరణ్ కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు స్పందించి, బాలాజీని వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి తమ్ముడు జటావత్ సాగర్ ఫిర్యాదు మేరకు రజిత, హాథీరామ్‌లపై కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం బాలాజీ మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలాంటి ఘటనకు కారణమైన హాథీరామ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

## నేరాలు-దారుణాలు

# అగ్ని ప్రమాదంలో రెండు బైకులు దగ్ధం

**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:**



ఇంటి ఆవరణలో నిలిపి ఉంచిన వాహనాలకు మంటలు అంటుకుని రెండు ద్విచక్రవాహనాలు కాలి పోయిన ఘటన మండలంలోని గోపాల పురంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. బాధితులు తూర్పాటి మునయ్య , అంజయ్య లు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని తమ ఇంటి ఆవరణలో స్ప్లెండర్ ప్లస్, ఎక్సెల్ హెవీ డ్యూటీ ద్విచక్ర వాహనాల ను వరండాలో నిలిపి నిద్రపోయారు. అర్ధరాత్రి సమయంలో పేలుళ్ళ శబ్దాలు రావడంతో ఇంటి నుంచి బయటకు వచ్చి చూడగా వాహనాలు దగ్ధం అవుతూ కనిపించాయి . దీంతో కేకలు వేయడంతో స్థానికులు కుటుంబ సభ్యులతో కలిసి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలతో పాటు, విద్యుత్ వైర్లు, ఇంటి రేకులు, కిటికీలు కాలిపోయాయి. గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు అంటించారని బాధితులు ఆరోపించారు. ఈ ప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

**: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**





**చిట్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం చిట్యాల లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ నియోజకవర్గానికి 3500 కేటాయించమని, మహిళా సంఘాల తరపున చిట్యాల పట్టణానికి రైస్ మిల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో మహిళలకు వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన గుర్తు చేశారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎంఎల్ఏ వేముల వీరేశం మాట్లాడుతూ పట్టణంలో 850 మంది పేద ప్రజలకు ఇందిరమ్మ ఇంట్లో అవసరం ఉందని అన్నారు. మహిళా సంఘాల వారికి రైస్ మిల్లు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత, ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్, గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు యాదవ్, జెర్రిపోతుల సత్యనారాయణ, దేశపాక లతా రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, సిల్వేరు శేఖర్, బొబ్బల సందీప రామ్ రెడ్డి, పందిరి గీతా రమేష్ తదితరులు ఉన్నారు.

# సిపిఎం పార్టీ నుండి సస్పెన్షన్

**నేరేడుచర్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

నేరేడుచర్ల సిపిఎం పట్టణ కమిటీ సభ్యుడు కుంకు తిరుపతయ్య ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ లు శనివారం తెలిపారు, శనివారం స్థానిక అరబండి భవన్ లో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఇతర పార్టీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటున్నందున క్రమ శిక్షణా రాహిత్యం కింద రెండు సంవత్సరాల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.సమావేశంలో మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, కొదమగుండ్ల నగేష్ నీలా రామ్మూర్తి , పాతూరు శ్రీను, మొగిలిచర్ల రుద్రమ్మ, చంచల కృష్ణవేణి తాడోజుశీను గుర్రం యేసు , వెంకన్న ,దొరేపల్లి వెంకటేశ్వర్లు ఎస్.కె హాఫీస్ కొండా వెంకటయ్య, కోదాటి సైదులు, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్తాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 07**



మండలంలోని తొండల్వాయి గ్రామంలో భక్తాంజనేయ స్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. అర్చకులు సాగి శైలేంద్ర కుమార్ శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్తముల చేత ఉదయము గణపతి పూజతో మొదలై సహస్ర మోదక యజ్ఞం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. అనంతరము అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తులంతా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత ప్రత్యూష శరత్ కుమార్,కర్నాటి గోవర్ధన్,సంఘం పాండు, ముద్దం నరసింహ గౌడ్, కోమటి మధుసూదన్, సంఘం వెంకటేశ్వర్లు,కుర్రే సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఎలుక కవిత మహేష్, చింత ఇస్తారి,చింత వెంకన్న, మేకల అంజయ్య,బింగి సందీప్,శిరిపాల సైదులు, దాసరి సత్యనారాయణ, చిలుకూరి వెంకన్న గౌడ్,రెడ్డిపల్లి మహేష్,బాసవాడ శేఖర్,బద్దం అశోక్ గౌడ్, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితమైన ప్రయోగాల కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలు ఉప కులపతి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 07**

విశ్వవిద్యాలయాలు కేంద్రాలుగా సమాజ హితమైన ఆవిష్కరణలు ప్రయోగాలు జరగాలని కోరారు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్. శనివారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ,బయో కెమిస్ట్రీ మరియు వృక్ష శాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో మార్చి 24, 25 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ సదస్సు పోస్టర్ ను ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఆవిష్కరించారు. మార్చి నెలలో "ఆరోగ్యవంతమైన భూమండలం కొరకు జీవశాస్త్రాల్లో ఆవిష్కరణలు " అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ను నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, డా కె ప్రేమ్సాగర్, డా మాధురి, ఆచార్య వసంత, ఆచార్య అన్నపూర్ణ ఆర్ఎస్ బుట్టి, డా శివరాం, డా రామచందర్ గౌడ్, బయో కెమిస్ట్రీ బయోటెక్నాలజీ, మరియు వృక్ష శాస్త్ర విభాగాల అధ్యాపకులు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



# వైస్సార్ కాలనీలో సుభాష్‌కు ఘనంగా శ్రద్ధాంజలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 07**

నార్కట్‌పల్లి పట్టణంలోని వై ఎస్ ఆర్ కాలనీకి చెందిన పురం సుభాష్,అనారోగ్య కారణాలతో మృతి చెందడం పట్ల స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, నార్కట్‌పల్లి మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జేర్రిపోతుల భరత్ కుమార్ సుభాష్ పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖానికి తోడుగా రూ.5000/ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు సభ్యులు మంద ఉమా గిరి, 7వ వార్డు సభ్యులు జిల్లా మహేష్ కుమార్, సీనియర్ నాయకులు మట్టపల్లి నాగరాజు, గెల్లి మల్లేష్, మాదాసు నరసింహ, నరేష్, షకీల్, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై సుభాష్ మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# కాంగ్రెస్ నాయకుల ప్రలోభాలు షురూ..

## కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టులపై దాడులు

## దుండగులను శిక్షించాలని జర్నలిస్టుల ర్యాలీ..

**కోదాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధిలో అధికార కాంగ్రెస్ పార్టీ ఓటర్లను కొనుగోలు చేసేందుకు ప్రలోభాలకు పాల్పడుతున్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో ఏడవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఓటర్లను ప్రలోభపరిచేందుకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. విషయం తెలిసిన ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు శ్రీకాంత్, సురేష్ లు అక్కడికి వెళ్లి పంపిణీ దృశ్యాలను చిత్రీకరిస్తుండగా తప్ప తాగిన కాంగ్రెస్ కార్యకర్తలు విచక్షణ రహితంగా దాడులు చేశారు. ఈ దాడులను నిరసిస్తూ కోదాడ జర్నలిస్టులు పట్టణంలోని ప్రధాన రహదారిపై శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తూ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డికి. ఆర్డీవో సూర్యనారాయణకు మెమోరాండం సమర్పించారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని డి ఎస్ పి కి జర్నలిస్ట్ నాయకులు వివరించారు. స్పందించిన డి.ఎస్.పి దర్యాప్తు చేసి వాస్తవాలను విచారించి చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎన్ హరి కిషన్ రావు, సైదా, కుడుముల సైదులు వీరాంజనేయులు, వంగవీటి శ్రీనివాస్, శ్రీకాంత్, గణేష్, రాంబాబు, వాసు, నజీర్, శ్రీనివాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని శిక్షించాలి..



**.....కోదాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను మద్యం, ధన ప్రలోభాలతో ప్రభావితం చేస్తున్న కాంగ్రెస్ నాయకుల అక్రమాలను వీడియోల్లో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై విచక్షణ కోల్పోయి, అధికార మదంతో కాంగ్రెస్ గూండాలు బహిరంగంగా దాడి చేయడం అత్యంత హేయమైన, నీచమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. ప్రజలకు నిజాలు తెలియకూడదనే భయంతో మీడియా గొంతు నొక్కే ప్రయత్నమే ఇది అన్నారు. కోదాడ నియోజకవర్గంలో జర్నలిస్టులపై జరిగిన ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను డిమాండ్ చేస్తున్నానన్నారు.

# క్యాన్సర్ ను ప్రథమ దశలో గుర్తిస్తే చికిత్స సులభం

## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కే లక్ష్మణ్



**మునగాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

:క్యాన్సర్ ను ప్రథమ దశలో గుర్తిస్తే చికిత్స సులభతరం అవుతుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కే లక్ష్మణ్ అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణిలో పోటు పుల్లయ్య స్మారక వివేకానంద వైద్యశాల ఆధ్వర్యంలో ( సేవా భారతి అనుబంధ సంస్థ) ప్రజల కు క్యాన్సర్ పై అవగాహన స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ పై బసవతారక ఇండో క్యాన్సర్ హాస్పటల్ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. ఆరోగ్య భద్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన ఉన్నట్లయితే వ్యాధులను దూరం చేయవచ్చు అన్నారు. ప్రభుత్వాలు విద్య, వైద్యం ఉచితంగా అందించా లన్నారు. విద్యతోనే ప్రతి మనిషిలో మూర్ఖత్వాన్ని వీడుతారన్నారు. విద్యతోనే ప్రతి ఒక్కరిలో మానసిక పరిపక్వత చెందుతార న్నారు. కోర్టుల కు మూడు రకాల కేసులు అధికంగా వస్తున్నాయన్నారు. భూతగాదాలు ,ప్రేమ, మద్యం కేసులు అత్యధికంగా పెరిగినాయి అన్నారు. కేసుల పరిష్కారం కోసం ప్రభుత్వం కొత్తగా మెడియేషన్ యాక్ట్ ప్రవేశపెట్టిందన్నారు. వయోవృద్ధుల సంరక్షణలో పిల్లలు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో డిఎంహెచ్ఓ పెండెం వెంకటరమణ, సూపరిడెంట్ శ్రవణ్ కుమార్, చంద్రశేఖర్, కళ్యాణ్ చక్రవర్తి, సేవా సమితి అధ్యక్ష ఉపాధ్యక్షులు దుర్గారెడ్డి సుమలత తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాల లో స్వాగతోత్సవ వేడుకలు



**కోదాడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో శనివారం బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిను లు, ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ సీనియర్ విద్యారర్థినులు, జూనియర్ విద్యార్థి నులకు మార్గదర్శకంగా ఉండాలని అలాగే, జూనియర్ విద్యార్థినులు, సీనియర్ విద్యార్థినులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని అన్నారు. కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు వేలాదిమంది విద్యార్థినులు ఉన్నత విద్యలు పూర్తిచేసి దేశ విదేశాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో ఉన్నారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థినులకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నత ప్రమాణాలతో కల్పించిందన్నారు. కళాశాల విద్యార్థినులు అన్ని రకాల సౌకర్యాలు వినియోగించు కోవాలన్నారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు మాట్లాడుతూ, బీటెక్ విద్యార్థినులు మొదటి సంవత్సరం నుండే ప్రణాళికా బద్దంగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, శివాజి, లక్ష్మణ్, అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించినాయి.

# రామాబాయి అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకోవాలి



**అనంతగిరి ఫిబ్రవరి 07 ప్రభాత వార్త:**

సమాజంలోని మహిళలు రమాబాయి అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఉపసర్పంచ్ ఏర్పుల ఝాన్సి అన్నారు. శనివారం మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఝాన్సీ తో పాటు అంబేద్కర్ యూత్ నాయకులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు రమాబాయి అందించిన చేదోడు వాదోడును మరిచి పోలేమ న్నారు. ఆమె అందించిన ప్రోత్సాహంతోనే అంబేద్కర్ మహోన్నతమైన రాజ్యాంగాన్ని మనకు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు అనిల్ కుమార్, ములకలపల్లి భవాని, శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్ కిన్నెర కల్పనా, మాజీ కోఆప్షన్ సభ్యులు సింగారెడ్డి అప్పి రెడ్డి, అంబేద్కర్ యూత్ సభ్యులు చిన్నం ప్రసాద్, విజయరావు, కొత్తపల్లి వినోద్, కార్తీక్, మైసయ్య పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**తుర్కపల్లి ,ఫిబ్రవరి 7 ప్రభాతవా**

త్తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 8 నుండి 11 వ తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్ తెలిపారు. 8 వ తేదీన గణపతి పూజ, గంగపూజ, బియ్యం సుంకు, భద్రకాళి పూజ, 9వ తేదీన ఒగ్గు కథ, దిష్టికుంభం, స్వామివారి కళ్యాణం, సూర్యుని ఎదుర్కోలు, బలిహారం ,అగ్నిగుండం తొక్కుట, ఎల్లమ్మకు పుట్ట కమ్ముట, బండ్ల బోనాలు, పుట్ట బంగారం తెచ్చుట ,మల్లన్న స్వామి చరిత్ర భాగవతం, అన్నదాన కార్యక్రమం. 10వ తేదీన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం, బోనాలు, ఆర్కెస్ట్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఫిబ్రవరి 15న మహాశివరాత్రి ప్రత్యేక పూజలు, ఫిబ్రవరి 16న స్వామివారి పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు




# మురుగు కాలువల నిర్మాణానికి ప్రణాళిక

**నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



మండలంలోని రామాపురంలో డ్రైనేజీ పూడిక తీత పనులను స్థానిక సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి శనివారం పరిశీలించారు. గ్రామంలో వార్డుల వారీగా డ్రైనేజీ కాలువలను పరిశీలించి మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. అవసరమైన చోటా డ్రైనేజీల నిర్మాణం పైపులైన్ పనులు, వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సర్పంచ్ వెంకటరెడ్డి తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అశోక్ వర్మ, సిబ్బంది వెంకటేశ్వర్లు, కొండలు, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ రద్దు చేయాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**

యూరియా పొందటానికి ప్రవేశపెట్టిన యాప్ ను రద్దు చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు. యాప్ లో వివరాలు నమోదు చేయడం ద్వారా ఇతర చోట్ల ఉన్న వారు కూడా వచ్చి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల వద్ద క్యూ కట్టి యూరియా తీసుకుపోతున్నారన్నారు. దీంతో స్థానికంగా ఉన్న రైతులకు యూరియా అందని పరిస్థితి నెలకొంటుందని పేర్కొంటున్నారు. పలుచోట్ల రైతులు యాప్ రద్దు చేయాలని ఆందోళనలు కూడా చేస్తున్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పిఎసిఎస్ ల వద్ద సమస్యలు ఉత్పన్నమవుతున్నందున గతంలో మాదిరిగానే యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# గౌరవ వేతనం విడుదల

**నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు గౌరవ వేతనము రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. 2025 జూలై నెల నుంచి డిసెంబర్ వరకు గౌరవ వేతనాలను ప్రభుత్వము మంజూరు చేసింది. పీఎం పోషణలో భాగంగా నెలవారీగా 1000 రూపాయల చొప్పున కార్మికుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది. నెలకు కార్మికులకు గౌరవ వేచనము రాష్ట్ర ప్రభుత్వం 2000 రూపాయలు అందజేస్తుంది. దీంతో నెలకు గౌరవ వేతనం 3వేల రూపాయలు కార్మికులకు అందుతుంది. జిల్లాలో 869 పాఠశాలల్లో 1489 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గౌరవేతనం కింద రూ.66,42,000 మంజూర య్యాయి. గౌరవ వేతనము నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేస్తారు.

# కళ్యాణ మండపానికి రూ. లక్ష విరాళం

**నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**

స్థానిక ఈ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకొచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత అధ్యాపకుడు కల్వకొలను శ్రీరంగరాజు, సుజాత దంపతులు శనివారం రూ. 1,00,016 (ఒక లక్ష పదహారు వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని అభినందించారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బవిరి శెట్టివెంకటరత్నం



,కొండా వెంకట సత్యనారాయణ, వందనపు దయాకర్, వందనపు నారాయణ ప్రకాశరావు ,చెన్నూరు వెంకటేశ్వర్లు (బాబు), దివ్వెల శ్రీనివాసరావు, బుస్సా మహేష్, గజ్జి అప్పారావు, వందనపు మోహన్ రావు, భువనగిరి ఉపేందర్ ,చెన్నూరు లోకేశ్వరరావు, వందనపు మోహన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

**నందికొండను ఓటింగ్ శాతంలో అగ్రస్థానంలో నిలపాలని కమిషనర్ విజ్ఞప్తి..**

**ఓటు వేయడానికి ఆధార్ లేదా ఓటర్ ఐడీ ఒరిజినల్ కార్డులు తప్పనిసరి**

**నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి పిలుపు**

**నాగార్జునసాగర్ ప్రభాతవా ఫిబ్రవరి 7**

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి రాబోయే ఎన్నికల్లో నందికొండ మున్సిపాలిటీలో ఓటింగ్ శాతంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని మున్సిపల్ కమిషనర్ ఏ.అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల సన్నద్ధతపై కీలక ప్రకటన చేశారు,ఓటర్లు ఎవరూ కూడా డబ్బు,మద్యం లేదా ఇతర ప్రలోభాలకు గురికావద్దనరు,మీ మనస్సాక్షి ప్రకారం స్వచ్ఛందంగా ఓటు వేయాలని కోరారు,పోలింగ్ కేంద్రానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు లేదా ఓటర్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని స్పష్టం చేశారు,నందికొండ ప్రజలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు



హక్కును వినియోగించుకొని మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షి ంచారు,మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత అనువైన ప్రదేశాల్లో 8 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశాం ఈ నెల 11వ తేదీన పోలింగ్ నిర్వహించబడుతుంది అనంతరం 13వ తేదీన మిర్యాలగూడ మార్కెట్ యార్డ్ లో ఓట్ల లెక్కింపు చేపడతాము అని కమిషనర్ వివరించారు,ప్రచార పర్వం ఊపందుకున్న తరుణంలో అధికారులు మరియు సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నారని ఆయన తెలిపారు.

## కార్మిక చట్టాల రద్దుతో శ్రమజీవులకు అన్యాయం జరుగుతుంది

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 7**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు వ్యతిరేక విధానాలు సామాన్య శ్రమజీవులకు నడ్డి విరుస్తోందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీర్ అన్నారు,శనివారం నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ అశోక్ రెడ్డి కి కార్మిక సంఘం నాయకులతో కలిసి కలిసి,కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వినతిపత్రం అందజేశారు,ఈ సందర్భంగా షేక్ బషీర్ మాట్లాడుతూ,దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,కార్పొరేట్ లకు మేలు చేసేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు,బ్రిటీష్ కాలం నాటి బానిసత్వ పని పద్ధతులను గుర్తు చేస్తూ, పని గంటలను మళ్లీ 12 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు కొత్త చట్టాల వల్ల కార్మికులకు కనీస వేతనం అడిగే హక్కు ఉండదనరు,ఉద్యోగ భద్రత పూర్తిగా కరువవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు,పేదలపై కేంద్ర ప్రభుత్వం కేవలం కార్మికులనే కాకుండా,రైతు సంక్షేమాన్ని కూడా దెబ్బతీస్తోందనరు,విద్యుత్ సంస్కరణల పేరుతో వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి రైతులపై భారం వేస్తున్నారు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు నిధుల కోత విధిస్తున్నారు,ప్రజా వ్యతిరేక చట్టాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటంలో కార్మికులు,రైతులు,వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనలని బషీర్ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలోమున్సిపల్ కార్మికులు మహేష్, ఇమ్మానుయేలు,శివ,జానీ,లక్షి ్మ ,తదితరులు ఉన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

**అమ్మవారి చీరల వేలం పాట ద్వారా రూ. 90 వేల నగదు సేకరణ**

**గుర్రంపోడు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:**

గుర్రంపోడు మండలం బుడ్డారెడ్డిగూడెం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు తమ ఉదారతను చాటుకున్నారు. ఇటీవల నిర్వహించిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి చీరల వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని రూ. 90 వేల నగదును సేకరించారు. ఈ మొత్తాన్ని గురువారం గ్రామ పెద్దమనుషుల సమక్షంలో ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సింగం బాలకృష్ణ మాట్లాడుతూ.. గుర్రంపోడు మండలంలోనే అత్యంత సుందరంగా ఈ ఆలయాన్ని నిర్మించాలని గ్రామస్తులందరం సంకల్పించామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో సేకరించిన ఈ విరాళం స్వామి వారి గర్భాలయ



నిర్మాణ పనులకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మ శ్రీనివాస్ యాదవ్, బొల్లం నరేష్, జెల్లా సైదులు, బొల్లం శంకర్, చినాల ఆంజనేయులు, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, సింగం నరేష్, సింగం శ్రీకాంత్ మరియు దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులంతా కలిసికట్టుగా సాగిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని మండల ప్రజలు కొనియాడుతున్నారు.

## లోకాయుక్త న్యాయమూర్తికి సాగర్ లో ఘన స్వాగతం

**నాగార్జునసాగర్, ప్రభాతవా ఫిబ్రవరి, 7 :**

తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త న్యాయమూర్తి ఏ రాజశేఖర్ రెడ్డి శనివారం నాగార్జునసాగర్ లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి నిడమనూరు కోర్టు సూపరిడెంట్ చంద్రశేఖర శర్మ, ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ లో ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన లోకాయుక్త న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ టూరిజం వసతి గృహం విజయ విహార్ కి చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు ఇచ్చిన గౌరవ



వందనాన్ని ఆయన స్వీకరించారు. కార్యక్రమానంతరం సాయంత్రం తిరిగి బయలుదేరి వెళ్లారు. వీరితోపాటు విజయ విహార్ మేనేజర్ కిరణ్, విజయపురి టౌన్ ఎస్ ఐ ముత్తయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి7:**

హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపాల్ జీ. యశస్విని, కరస్పాండెంట్ యన్.ఆకాంక్ష, కలెక్టర్ సుష్మిత, ఎమ్మెల్యే జీ.విరజిత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి జే.రమ్య శ్రీ, సీఎం బి.మణి కంఠ, గవర్నర్ గా సిహెచ్.చైత్ర లు వ్యవహరించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులకు విలువైన అనుభవాన్ని అందిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులుగా పనిచేసినపుడు వారి బోధన వెనుక ఉన్న శ్రమను బాధ్యతగా తీసుకొని అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యండి.కరీం, సతీష్, రాజు, నరేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జున సాగర్ వార్త

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి7:**



హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపాల్ జీ. యశస్విని, కరస్పాండెంట్ యన్.ఆకాంక్ష, కలెక్టర్ సుష్మిత, ఎమ్మెల్యే జీ.విరజిత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి జే.రమ్య శ్రీ, సీఎం బి.మణి కంఠ, గవర్నర్ గా సిహెచ్.చైత్ర లు వ్యవహరించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులకు విలువైన అనుభవాన్ని అందిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులుగా పనిచేసినపుడు వారి బోధన వెనుక ఉన్న శ్రమను బాధ్యతగా తీసుకొని అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యండి.కరీం, సతీష్, రాజు, నరేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



: మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష ్మణ్ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డుల్లో పర్యటించారు. ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు వివరించాలని సూచించారు. భువనగిరి ఖిల్లా పై కాషాయ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.అనంతరం కుమ్మరి వాడ చౌరస్తాలోని మొల్లమాంబ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు రక్తపురం బలరాం,జెర్రిపోతుల భరత్, జిల్లా, పట్టణ నాయకులు పాల్గొనారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

**నిడమనూరు ప్రభాత వార్త ఫిబ్రవరి7**

మండల కేంద్రంలోని పూర్వ విద్యార్థులు పదవ తరగతి20042005 బ్యాచ్ విద్యార్థులు నిడమనూరుకు చెందిన గుండు సంధ్యకు తన భర్త గుండు రాజు ఇటీవల కాలంలో మరణించడంతో గుండు సంధ్య కు 49500/ రూపాయలు తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేశారు. తోటి స్నేహితులు మాట్లాడుతూ ప్రభుత్వము భర్త చనిపోయిన సంధ్యను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో. కొమ్ముగోని శ్రీను, నాగరాజు, కోటయ్య, సంధ్యారాణి, సుందరయ్య వినోద్, వెంకన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని పట్ల ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన

### .....దేహశుద్ధి చేసిన బాలిక కుటుంబీకులు....





**చింతపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**

విద్యార్థినిలను కన్న బిడ్డలవలే చూసుకుంటూ వారికి దిశానిర్దేశం చేయాల్సిన ఉపాధ్యాయులు ఆ వృత్తికే మాయని మచ్చలా ప్రవర్తిస్తున్నారు. విద్యా బుద్ధులు నేర్పించి, సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన టీచర్లు కీచకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలం పరిధిలోని మాల్ వీటినగర్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థినిపట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడికి బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు శనివారం దేహశుద్ధి చేశారు. వివరాల్లోకి వెళ్తే.. చింతపల్లి మండలం మాల్ ప్రాథమిక పాఠశాలలో దేవ్లా అనే ఎస్టిటి ఉపాధ్యాయుడు పని చేస్తున్నాడు. ఇదే మండలంలోని తక్కెళ్ళపల్లిలో పోస్టింగ్ ఉండగా, డిప్యూటేషన్‌పై ఐదు నెలలుగా మాల్ స్కూలుకు వస్తున్నాడు. అయితే దేవ్లా నిత్యం మద్యం మత్తులో పాఠశాలకు వచ్చేవాడు. ఇటీవల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న ఓ బాలికతో దేవ్లా అసభ్యంగా ప్రవర్తించడంతో ఈ విషయాన్ని బాలిక తన తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన తల్లిదండ్రులు వెంటనే పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. అనంతరం క్లాస్ రూమ్ నుంచి టీచర్ దేవ్లాను బయటకు లాక్కొచ్చి చితకబాదారు. అనంతరం అతన్ని పోలీసులకు అప్పగించారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఎంఈఓ నీరుడు అంజయ్య పూర్తి నివేదికను సమర్పించగా, వెంటనే స్పందించిన అధికారులు అతనిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీచేశారు. ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు



**చింతపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**

రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి 127వ జయంతిని శనివారం మండల కేంద్రంలో పలు ప్రజాసంఘాలు ఘనంగా నిర్వహించాయి. రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్ల ముందు కన్నబిడ్డలు కడతేరిపోతున్నా పుత్రశోకాన్ని దిగమింగి రాజ్యాంగ రచనలో అంబేద్కర్‌కు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకున్న త్యాగశీలి రమాబాయి అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు భావండ్లపల్లి చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర జగన్, మాజీ ఎంపిటిసి ఎలిమినేటి నరసింహ, ఎర్ర రాకేష్ కురుమేటి కృష్ణయ్య, ప్రమీల, ఆగిరి రవి, బొలి సాని సత్యనారాయణ, కదారి అంజయ్య, మొగిలి మోని జంగయ్య, పోలే సైదులు, నల్ల ప్రసాద్, అక్బర్, కురుమేటి మల్లయ్య, చోటు, మాధవి, మంజుల, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జికేందర్‌కు జానపద సాహిత్యంలో పిహెచ్‌డి

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



ఇటీవల విడుదల చేసిన అర్హత పరీక్ష(ఎన్‌ఈటి) ఫలితాల్లో మండలంలోని పెండినపాకల గ్రామానికి చెందిన పేర్ల జికేందర్ జానపద సాహిత్యంలో పిహెచ్‌డికి అర్హత సాధించారు. నిరుపేదకుటుంబానికి చెందిన పేర్ల వెంకటయ్య కుమారుడు జికేందర్ పేదరికాన్ని జయించి, విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు చదివి పిహెచ్‌డికి అర్హత సాధించి, చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, జికేందర్‌ను అభినందించారు.

## విద్యార్థులకు బుక్స్, జ్యామెంట్రీ బాక్స్‌లు, నోట్‌బుక్స్ పంపిణీ



**మర్రిగూడ ఫిబ్రవరి 07 ప్రభాత వా**

గ్రామంలో బేతేల్ గాస్పెల్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆఫ్టర్ స్కూల్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు బుక్స్, జ్యామెంట్రీ బాక్స్‌లు, నోట్‌బుక్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్యూషన్ టీచర్స్ సుధీర్, అనూష, రవీందర్ రాజు, వెంకటమ్మ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ట్యూషన్ సెంటర్ ద్వారా ప్రతిరోజూ సుమారు 30 మంది విద్యార్థులకు ట్యూషన్ బోధించడంతో పాటు భోజనం కూడా అందిస్తున్నారు. ముఖ్యంగా పేద కుటుంబాల విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. విద్యతో పాటు పోషణను అందిస్తూ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## పల్లా వెంకటరెడ్డికి పాండురంగారావు జన్మదిన శుభాకాంక్షలు

**మర్రిగూడ ఫిబ్రవరి 07 ప్రభాతవా**



మునుగోడు మాజీ శాసనసభ్యులు, సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ పల్లా వెంకటరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు హైదరాబాద్‌లోని వారి నివాసాన్ని సందర్శించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజా ఉద్యమాలకు ఆయన అందిస్తున్న సేవలు అనన్యసాధారణమని కొనియాడారు. ఈ భేటీలో సీపీఐ పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యలు, సాంస్కృతిక ఉద్యమాల పాత్రపై చర్చ జరిగినట్లు తెలిపారు.

## డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనం పరిశీలన...

**చింతపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తీదేడు గ్రామంలో డంపింగ్ యార్డు, గ్రామ నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను శనివారం యంపిడిఒ సుజాతతో కలిసి గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, పరిశీలించారు. గ్రామంలో గ్రామ నర్సరీ కోసం ప్రభుత్వం భూమిని కేటాయించాలని కోరారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధి కోసం గ్రామ నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు నిర్మించారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ఉలుపాల శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ, మర్ల యాదగిరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల పురుషోత్తంరెడ్డి, వీరమల్ల వెంకటయ్య, ఉడుత శంకరయ్య, వీరమల్ల సత్తయ్య, వలమోని వెంకటయ్య, మునగాల అశోక్, ఏపిఒ శౌరిరెడ్డి, టిఎ పకీర, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య, తదితరులున్నారు.




## రోడ్డు భద్రతకు పెద్ద అడుగు - పిచ్చి చెట్ల తొలగింపు ప్రారంభం

**మర్రిగూడ ఫిబ్రవరి 07 ప్రభాతవా**



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవతో ఎస్‌డిఎఫ్ నిధులను వినియోగిస్తూ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంరెడ్డిపల్లి రోడ్డు నుంచి తానేదార్‌పల్లి మీదుగా సరంపేట తాండా వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్ల తొలగింపు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ లవంగ నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులను శుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పగిల్ల శంకర్, నాగార్జునతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**మర్రిగూడ/గట్టుప్పల్, ఫిబ్రవరి 7: ప్రభాతవార్త**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలతో పోరాడతామని, ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తోందని విమర్శించారు. రైతులు, కార్మికులు తమ హక్కుల కోసం పోరాడుతున్నా పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటువరం చేయడం ద్వారా కార్పొరేట్ లాభాలను పెంచుతోందని ఆరోపించారు. కార్మికుల పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలైతే కార్మికులు సమ్మె హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, జీతాలపై బేరసారాలు చేసే హక్కు కోల్పోతారని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశా, వీవోఏ, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు కార్మికులు, ఉద్యోగులు, రైతులు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్రవాదులు సంపూర్ణ మద్దతు ఇచ్చి పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములు, పడసబోయిన యాదగిరి, లేకుమట్ల కృష్ణ, పెద్దగానరసింహ, నరసింహ పాల్గొన్నారు.

# ఘనంగా వేణుగోపాల స్వామి మాస కల్యాణోత్సవం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 07**

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి మాస కల్యాణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి దివ్య దర్శనంతో పులకించిపోయారు. ఉదయం శుభముహూర్తంలో అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళ వాయిద్యాలు, భజనలు, కీర్తనలతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో నిండిపోయింది. రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తుల సంక్షేమం, గ్రామ శాంతి, సమృద్ధి కొరకే ఈ మాస కల్యాణోత్సవం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. స్వామి వారి సన్నిధిలో ప్రతినెల మాస కల్యాణోత్సవం, సుదర్శన యాగం నిర్వహిస్తున్నామని, భక్తులు ఆయా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు కోరారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన దాతలు పాశం లింగారెడ్డి దంపతులు 100 కేజీల బియ్యం, ప్రజ్ఞాపురం భారతమ్మ జ్ఞాపకార్థం ప్రజ్ఞాపురం రామకృష్ణ పద్మ దంపతులు 25 కేజీల బియ్యం,





సిలువేరు వెంకటరమణ కల్పనా రెడ్డి దంపతులు 25 కేజీల బియ్యం, అడ్వకేట్ సోమ పద్మ వెంకటరెడ్డి దంపతులు 5116/, దేవరశెట్టి నారాయణ రుక్మిణి దంపతులు 1116 / రూపాయలు విరాళంగా అందజేశారు. కళ్యాణోత్సవానికి సహకరించిన దాతలను ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు .కార్యక్రమంలో ఆలయ అర్చకులు కారంపూడి కృష్ణమాచార్యులు, వేణుచార్యులు,కమిటీ సభ్యులు ఐతరాజు రమేష్,సామ కొండల్ రెడ్డి, యాద వెంకన్న, బండారు రమేష్, కొప్పు నరసింహా, మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం సజావుగా సాగేందుకు స్వచ్ఛంద సేవకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# మహిళా చట్టాల అమలుకై ఉద్యమిద్దాం

**జి. అనసూయ పి ఓ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు**



**నకిరేకల్ .ప్రభాతవార్త .ఫిబ్రవరి. 7** ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు బూరుగు లక్ష్మమ్మ అధ్యక్షతన నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భావనంలో జరిగింది. ఈ సమావేశానికి పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ.. మహిళా చట్టాలు అనుభవాలు న్యాయం కోసం సుదీర్ఘ ప్రయాణం అనే పుస్తకాన్ని పి.ఓ.డబ్ల్యూ అఖిల భారత సమన్వయ కమిటీ ప్రచురించినదని ఈ పుస్తకాన్ని మహిళలు చదివి సామజిక, రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. పుస్తక ప్రాధాన్యతను వివరించారు. గత ముప్పై ఏండ్లుగా మహిళలు పోరాడి సాధించుకున్న చట్టాలు ఎందుకు విఫలం అవుతున్నాయో పాలకులు సమాధానం చెప్పాలని అన్నారు. చట్టాల అమలుకోసం మహిళలు దేశవ్యాప్తంగా పోరాడాల్సిన ఆవశ్యకతను వివరించారు. పితృస్వామిక భావజాలాన్ని వంటపట్టించుకున్న ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ అధికార గణం, ఆధిపత్య వర్గాలు పేద సామాన్య మహిళలకు న్యాయం అందకుండా ఎలా అడ్డుపడుతున్నాయో వివరించారు. మహిళల రక్షణ కోసం నిర్భయలాంటి ఎన్ని చట్టాలు వచ్చినా, షీ"టీమ్ లు ఏర్పడిన షోయింగే తప్ప అమలు జరగడం లేదని అన్నారు. పితృస్వామ్య, ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా మహిళలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో పి.ఓ.డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, ఉపాధ్యక్షురాలు సిలువేరు సునీత, మాగీ చైతన్య, మామిడోజు నాగలక్ష్మి, ఎస్. కె జాయిదా, గుగ్గిళ్ల భద్రమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 07**

నార్కట్పల్లి మండలంలోని కాకతీయ హై స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల పాత్రలను పోషిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రిన్సిపల్, కలెక్టర్, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే, డీఈవో, మంత్రులు వంటి కీలక పదవులను స్వీకరించి బాధ్యతాయుతంగా వ్యవహరించారు. ఇది విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, పరిపాలనా అవగాహన పెంపొందించడం లో ఎంతో దోహద పడిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ ముద్దం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు నేడు పోషించిన పాత్రలను భవిష్యత్తులో నిజ జీవితంలో కూడా సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్గా స్రవంతి, కరస్పాండెంట్గా జాల శివాని, కలెక్టర్గా బొజ్జ పుతిన్, ముఖ్యమంత్రిగా ముద్దం వరుణ్ సాయిరాం, ఉపముఖ్యమంత్రిగా సుస్మిత్మ, ఎమ్మెల్యేగా బింగి తులసీరామ్, డీఈవోగా



తొట్ల భార్గవ కృష్ణ, మంత్రిగా చిట్టిపోలు శివకుమార్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ముద్దం స్వప్నతో పాటు లక్ష్మి, కళ్యాణ్, మేడి రాంబాబు, బింగి శ్రీనివాస్ గౌడ్, హర్ష గౌడ్, వివేక్ సాయిరాం గౌడ్, సుచరిత, స్వప్న, రమాదేవి, జ్యోత్స్న, జహీరా, జానకి తదితర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులకు ఒక మంచి అనుభవంగా నిలిచిందని, భవిష్యత్ నాయకులుగా ఎదగడానికి ఇది బలమైన పునాది అని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

**కట్టంగూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త,** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈదులూరు యందు శనివారం రోజున స్వపరిపాలనా దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విదార్థ్యక్షులు సర్వాంగ సుంజరంగా ముస్తాబై, తమకు కేటాయించిన పదవులకు వన్నె తెచ్చారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గీతిక, కలెక్టర్ గా వెన్నెల, ఎమ్మెల్యేగా నిఖిల్ తో పాటు వివిధ ఉపాధ్యా యులుగా, అధికారులుగా, ప్రజా ప్రతి నిధులుగా విద్యర్థులు తమ ప్రతిభను ప్రద ర్శించారు. ఈ కార్యక్రమంతో పాఠశాల ప్రధానో పాధ్యాయులు నర్సి రెడ్డి, ఉపాధ్యా యులు బాలరాజు, వెంకటేశ్వర్లు, భూలక్ష్మ, జగదీష్, రమేష్, వెంకులు. హరిచంద్ర రెడ్డి, రాజేందర్, మాణిక్యం, పాఠశాల భోధనేతర సిబ్బంది సుమీర్, చంద్రమోళి, ప్రభాకర్ పాల్గొన్నారు.






## విద్యార్థుల కళలు, సృజనాత్మకతను వెలికితీస్తున్న ప్రథమ్ సంస్థ

**కట్టంగూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త,**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో గత రెండు రోజులుగా ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ్ సంస్థ హైదరాబాద్ క్లస్టర్ బాధ్యులు దీప్తి సింగ్, రాష్ట్ర బాధ్యులు హనుమంతు, క్రియేటివిటీ క్లబ్ కోఆర్డినేటర్ తాటి మల్లయ్య, నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ ఒంటెపాక సంధ్య, టాన్-90 ట్రైనర్ క్రిస్టల్, హెల్త్ కేర్ సెంటర్ ప్లేస్మెంట్ అధికారి నివేదిత, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చెన్నై నుండి వచ్చిన సైన్స్ రిసోర్స్ పర్సన్ స్వాతి ప్రియా విద్యార్థుల తో కలిసి పలు రకాల శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించి, విద్యార్థులచే వాటిని తయారు చేయించి, వాటి ఉపయోగాన్ని వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న కళలు, ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు ఎంతో అవసరమని, ఇవి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయన్నారు. రెండు రోజులు నిర్వహించిన కార్యక్రమం లో సైన్స్ పరికరాల తయారీలు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం ప్రశంసా పత్రాలు అందజేశారు.

## గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం శనివారం చిట్యాలలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దకాపర్తి గ్రామంలో నెలకొన్న సమస్యలు, అవసరమైన మౌలిక సదుపాయాలపై మంత్రికి వివరించి వినతిపత్రం అందజేశారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒర్సు సైదులు, వార్డు సభ్యుడు ఏర్పుల యాదయ్య, సాగర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

**ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ**

**ఎన్నికల సమయంలో అధికారులు నిర్లక్ష్యం**

**వహిస్తే చర్యలు తప్పవు**

**పోలీస్ శాఖ ఎన్నికల కేంద్రాల వద్ద భారీ బందోబస్తు**

**నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**





**దేవరకొండ (పెద్ద అడిశర్లపల్లి)07 పిబ్రవరి ప్రభాతవార్త:** మునిసిపల్ ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరుగుతున్న పోలింగ్ బూత్‌ను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తనిఖీ చేశారు. శనివారం నాడు ఆయన దేవరకొండ మున్సిపాలిటీలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.పోలింగ్ ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల నిబంధనల అమలు తీరును పరిశీలించారు. పోలింగ్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానం సక్రమంగా జరుగుతున్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు.పోస్టల్ బ్యాలెట్ బాక్స్ లను హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఓటర్ లిస్ట్ చెక్ చేశారా? సీరియల్ నెంబర్ చూసుకున్నారా? ఫారం 12 చూస్తున్నారా? వార్డులో ఎంతమంది ఓటర్లు ఉన్నారో చెక్ చేసుకోండి? ఐడి ప్రూఫ్ తో పోస్టల్ ఓటింగ్ ప్రారంభంలో ఏజెంట్ సంతకం స్వీకరించి వీడియోగ్రఫీ చేయించాలని చెప్పారు.ఓటింగ్ ముగిసిన తర్వాత మళ్లీ సంతకం చేయించుకొని వీడియోగ్రఫీ తీయించాలన్నారు.మొదటిగా ఓటు వేసే వారి దగ్గర ఐడి ఎపిక్ కార్డు వెరిఫికేషన్ చేసుకుని పోలింగ్ స్టేషన్లో రిజిస్టర్ లో ఆర్ ఓ సంతకం చేయాలని.ప్రతి ఆర్ ఓ దగ్గర ఓటర్ లిస్టు పిబి రిజిస్ట్రేషన్ తప్పకుండా ఉండాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిగా పార దర్శకంగా, నిబంధనలకు అను గుణంగా నిర్వహించాలని సూచిం చారు. అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రతి ఓటు విలువైనదని గుర్తించి అత్యంత జాగ్రత్తతో విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా నిర్లక్షయం ఉండకూడదని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పోలింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.అవసరమైన భద్రతా చర్యలు తీసుకొని, ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.అనంతరం డి ఆర్ సి సెంటర్ ఏర్పాట్లపై ఆర్డీవోతో డిఎస్పీతో సమీక్ష చేశారు. డి ఆర్ సి సెంటర్ దగ్గర అన్ని ఏర్పాట్లు చేయాలని ,జోనల్ ఆఫీసర్ వారిగా స్టాఫ్ హాజరు, భోజనశాలలు, మూత్రశాలలు, డ్రింకింగ్ వాటర్ సౌకర్యాలు కల్పించాలని, రిజర్వ్ స్టాఫ్ ని ఏర్పాటు చేసుకోవాలని, మైక్రోఅబ్జర్వేలు పోలింగ్ వైజ్ మూడవ రాండమేషన్ ప్రకారం పోలింగ్ సిబ్బంది ని ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,డి.ఎస్.పి శ్రీనివాసరావు, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్రావు, సీఐ వెంకట్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ రాజు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అవకాశం ఇవ్వండి....

# వార్డును సమగ్రాభివృద్ధి చేస్తా....

**బిజెపి మూడవ వార్డు అభ్యర్థి ఏమి రెడ్డి శంకర్ రెడ్డి......**

**ముమ్మర ప్రచారం చేస్తున్న శంకర్ రెడ్డి**





**నేరేడుచర్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** అవకాశం ఇవ్వండి వార్డును సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తానని నేరేడుచర్ల మున్సిపాలిటీ మూడవ వార్డు అభ్యర్థి ఏమి రెడ్డి శంకర్ రెడ్డి ఓటర్లకు హామీ ఇచ్చారు, ఆయన శనివారం మున్సి పల్ ఎన్నికల్లో భాగంగా మూడవ వార్డులో విస్తృత ప్రచారాన్ని చేపట్టారు బిజెపి అభ్యర్థిగా తనను గెలిపిస్తే కేంద్ర నుండి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించి సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు, వార్డు ప్రజలకు తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానన్నారు, శంకర్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడిగా సాయి వికలాంగుల సంఘం ఏర్పాటు చేసి వికలాంగులకు పింఛన్లు, ఎన్టీఆర్ కాలనీలో వికలాంగులకు ఇండ్ల స్థలాలు ఇప్పించి స్థానికులకు సుపరిచితులే, ఎంఏ బీఈడీ ఉన్నత విద్య అభ్యసించిన శంకర్ రెడ్డి స్థానిక అన్ని సమస్యలపై అవగాహన కలిగి ఉన్న అభ్యర్థి, ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఓటరును కలుస్తూ దేశ సమగ్రతకు, ప్రశ్నించే గొంతుకు, అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు

# ఆధ్యాత్మిక సేవతోపాటు ప్రజాసేవే లక్ష్యంగా కౌన్సిలర్‌గా కొప్పు పోటీ





**నేరేడుచర్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** ఆధ్యాత్మిక సేవతో పాటు ప్రజాసేవే లక్ష్యంగా మొట్ట మొదటిసారిగా భారతీయ జనతా పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నట్లు నేరేడుచర్ల 12వ వార్డు బిజెపి అభ్యర్థి కొప్పు లక్ష్మీ నారాయణ గౌడ్ అన్నారు, ఆయన శనివారం స్థానిక 12వ వార్డులో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు, తాను ఇప్పటివరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 40 కంఠ మహేశ్వరుడి దేవాలయాలకు విరాళాలు అందించ డమే కాకుండా ఆలయాల నిర్మాణానికి విశేష కృషి చేసినట్లు తెలిపారు, బూరుగడ్డ అగ్రహారం సోమవరము, ముసొద్దు సింగారం, బక్క వంతుల గూడెం, మఠంపల్లి, మేళ్లచెరువు, బేతవోలు, గడ్డి పల్లి, నూతనకల్లు, పొట్లపాడు ఖమ్మం జిల్లాలో పలు కంఠ మహేశ్వరుడి దేవాలయ లా నిర్మాణానికి చేయూతనిచ్చాడు, అంతేకాకుండా పెంచికల్ దిన్న, దాసారం తదితర గ్రామాలలో ఆలయాలలో జరిగే వివిధ కార్య క్రమాలకు అన్నదానాలకు విరాళాలు అందజేశారు, పలు దేవాలయాలకు ఆయన అందజేసిన విరాళాలకు గుర్తుగా ఆయనను పలు దేవాలయాల కమిటీలు ఘనంగా సన్మానించారు, తనను గెలిపిస్తే స్థానిక సమస్యలను మున్సిపాలిటీ దృష్టికి తెచ్చి ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు, అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానన్నారు, తన గెలుపు కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలిపినట్లేనని పేర్కొన్నారు

# జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ తనిఖీలు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త .ఫిబ్రవరి 7** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపట్టింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువులు అక్రమంగా సరఫరా కాకుండా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్వయంగా పలు చెక్ పోస్టులు, తనిఖీ కేంద్రాలను పరిశీలించి పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారులు, గ్రామీణ మార్గాలు, పట్టణ పరిధుల్లో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని, అనుమానాస్పద వాహనాలు మరియు వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు.తనిఖీల్లో భాగంగా కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు సహా అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, మద్యం, నగదు, గిఫ్ట్ వస్తువులు తరలిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి నట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అలాగే, ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ తనిఖీ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్.ఐ గోపాల్ రావు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌తోనే అభివృద్ధి

**కాంగ్రెస్ మిత్ర పక్షాల అభ్యర్థులను గెలిపించాలి**

**కాంగ్రెస్ మిత్ర పక్షాల అభ్యర్థులను గెలిపించాలి**



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త:** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో తెలంగాణ లోనే హుజూర్ నగర్ నియోజకవర్గం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్ కే మన్సూర్ అలీ అన్నారు. శనివారం హుజూర్ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో కాంగ్రెస్, వామపక్ష ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ మున్సిపాలిటీ 28 వార్డుల లో కాంగ్రెస్ సిపిఐ సిపిఎం మిత్ర పక్షాల అభ్యర్థు లను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లోనే అన్ని వర్గాల రంగాల అభివృద్ధి సంక్షేమం ఉపాధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య డిసిసి మాజీ కార్య దర్శి ఐల వెంకన్న గౌడ్ సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముషం సత్యనారాయణ ఉప్పల వెంకటే శ్వర్లు బెల్లంకొండ వెంకటనారా యణ బొడ్డు గోవిందరావు షేక్ రజాక్ బాబా, మామిడి కాశయ్య ఆవుల నాగే శ్వరరావు, ఏ.నర సింహచారి గుండా నాగేశ్వరరా వు ములకలపల్లి నరసింహారా వు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై దృష్టి సారించిన సర్పంచ్ రమేష్

**బీబీనగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**

మండలంలోని రాయరావుపేట గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలపై ఆ గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ కోవలోనే గ్రామంలో నెలకొలువున్న విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. వంగిన స్తంభాలను తొలగించుట, ఇండ్లపై ఉన్న మహిళలు తొలగించుట పై దృష్టి పెట్టి వెంటనే విద్యుత్ ఏఈ మనోహర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జేఈ వెంకన్న పంపి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సత్య లక్ష్మీ శ్రీ వెంకటేష్, చీరాల రాజు, మాజీ సర్పంచ్ బొర్ర గండయ్య తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

:విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని సర్పంచ్ బొర్ర రమేష్ అన్నారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలోని పాఠశాలను మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డితో కలిసి శనివారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల కోసం ట్యూషన్ చెప్పేందుకు ప్రత్యేక టీచర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పాటు చేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై సర్పంచ్ బొర్ర రమేష్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, పంచాయతీ కార్యదర్శి సుస్మిత, ఉప సర్పంచ్ యర్కల శివకుమార్, వార్డు సభ్యులు పడాల వేదన హరి, సత్య లక్ష్మీ శ్రీ వెంకటేష్, కంచి మేకల వెంకటేష్, తిప్పర బోయిన జంగమ్మ జంగయ్య, చినాల రాజు, ప్రకాష్, రొంపి ఆనంద్, మాజీ సర్పంచ్ బొర్ర గండయ్య, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ బ్రహ్మచారి, నాయకులు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



## దొంగిలించిన 40 మొబైల్ ఫోన్ లను రికవరీ బాధితులకు అందజేసిన పోలీసులు

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



: సెల్ ఫోన్ పోయిందని బాధితుల ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు సుమారు 40 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి శనివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు అమ్మినా కొనకూడదని, ఓటీపీలు చెప్పి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోకూడదని, యువత ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ కూరెళ్ళ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 7 ప్రభాత వార్త.**

నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి సహకరించిన దాత కూరెళ్ళ లక్ష్ మ్రణ్ గారికి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ గారి కుమారుడు గడ్డం అశోక్ ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్ యాదవ్ వార్డు మెంబర్లు కొంపెల్లి స్వప్న నాగరాజు కందుల లక్ష్ మ్రమ్మ కడెం నాగమణి తుమ్మలగూడెం యాదయ్య కన్నెబోయిన అంజయ్య భాషబోయిన పాండు యాదవ్ వడ్లకొండ ధనలక్ష్మి శ్రీ నరసింహ కోరుకొప్పుల మహేష్ భాషబోయిన లింగం యాదవ్ కూరెళ్ళమాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని మత్స్యగిరి హనుమంతుల తిరుమలేష్ యాదవ్ బచ్చు రాధా కిషన్ అరిగే మహేష్ హనుమంతుల వెంకటేష్ కుమార్ మోతే లక్ష్మారెడ్డి యాస మహేందర్ రెడ్డి నార్కట్పల్లి రవి గంగని శ్రీనివాస్ బండ మహేష్ ఉప్పల మచ్చ గిరి తుమ్మలగూడ రంగయ్య నిమ్మనగూటి గణేష్ సభ్యులు కొమ్ము గణేష్ జిట్ట నాగరాజు బెజ్జంకి శ్రీరామ్ మారుపాక లోకేష్ కత్తుల జలంధర్ కొమ్ము నరేష్ తుమ్మలగూడెం వెంకటేష్ తుమ్మలగూడెం గోపి మ



## ప్రతి ఓటరు బాధ్యతతో ఓటు హక్కు వినియోగించుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ రామలింగం**

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**




: జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు స్వీప్ ఆక్టివిటీస్ లో భాగంగా శనివారం జిల్లా సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ రామలింగం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి గంజ్ ఏరియా వరకు కళాకారులు నృత్యాలు చేస్తూ ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి ఘర్షణలు, వర్గ పోరు, కుల మతాలకు అతీతంగా మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంజిరెడ్డి,పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, రిటర్నింగ్,సహాయక రిటర్నింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్,పట్టణ ప్రజలు, అధికారులు,రెవెన్యూ సిబ్బంది, పురపాలక, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలీలకు సేవలందించిన దంపతులకు నివాళులర్పించిన పారిశ్రామికవేత్త విష్ణు.

**. ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త.**



ఆత్మకూరు యం మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం కార్యదర్శిఎలగందుల శ్రీనివాస్ ఎలగందుల శ్రీను వాస్ దంపతు లు లక్ష్మి శ్రీ దత్తాత్రిప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పారిశ్రామికవేత్త తొర్ర విష్ణు చిత్రపటానికి పూలమాలవాసి నివాళులర్పించారు. అనంతరం పద్మశాలి కుల ఆరాధ్య దైన శివ భక్త మార్కండేయ చిత్రపటాన్ని శ్రీనివాస్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు రచ్చ గోవర్ధన్ గర్దాసు లింగయ్య అధ్యక్షుడు నోముల యాదగిరి, రచ్చ జ్ఞానేశ్వర్ మల్లయ్య బోడ యాదగిరి నల్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి వార్త

## డబుల్ సిసి రోడ్డు పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 7 ప్రభాత వార్త.**



ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని హై స్కూల్ నుండి అంగడి బజారు వరకు జిల్లా కలెక్టర్ మైనింగ్ నిధుల నుండి మంజూరైన 2.35 లక్షలు (రెండుకోట్ల ముప్పై అయిదు లక్షలు) డబల్ సిసి రోడ్డు పనులను ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి శ్రీ చందర్ గౌడ్ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ మాజీ సర్పంచులు యాస లక్ష్మారెడ్డి, ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, బీసు చందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కవిత,అఖిలపక్షం నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, బొబ్బలి ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, గుండె గాని సత్తయ్య, బండారి సత్యనారాయణ, లోడి వెంకటయ్య, వార్డు మెంబర్లు గడ్డం సతీష్ గౌడ్, బూడిద శేఖర్ గౌడ్, పైల్ల ప్రసన్న ప్రశాంత్,రాగటి మత్స్యగిరి,గట్టు విశాల్, కూరెళ్ళ అనిల్ వివిధ పార్టీల నాయకులు నోముల యాదగిరి,రంగ శ్రీను, లోడి మధు, కొమరాజుల శ్రీను,ఎలగందుల మల్లయ్య,బండారి సాయి, రాగటి శ్రీను కాంట్రాక్టర్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రవికుమార్ కు సన్ రైస్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**బీబీనగర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**

మండలంలోని జియ పల్లి గ్రామానికి చెందిన ఎరుకల రవికుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. లారీ డ్రైవర్ గా పనిచేసే రవికుమార్ పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు కుదురుకుంటూ ఇల్లు గడవక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రవికుమార్ పరిస్థితిలను తెలుసుకున్న ఘట్కేసర్ మండలం ఎన్ఎఫ్ సి నగర్ కు చెందిన సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ శనివారం 20 వేల రూపాయల చెక్కు ను అందజేశారు. సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ గతంలో ఎంతోమంది కి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సభ్యులు ఆల్వ వీరారెడ్డి మాట్లాడుతూ సంస్థ ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుంబాలను ఆదుకున్నదని, భవిష్యత్తులో కూడా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను ఆదుకోవడానికి ట్రస్ట్ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లం రాజు సుందర రావు, మోపర్తి శ్రీకాంత్, ఆల్వ వీరారెడ్డి, తలబోయిన కృష్ణ, దేశ బోయిన ఐలయ్య, నాగిల్లి రామయ్య, దేవరకొండ హారిక, దైతా మాధవి పాల్గొన్నారు.

## యూరియా కొనుగోలుకు యాప్ బుకింగ్ తప్పనిసరి

**అడ్డగూడూరు, ఫిబ్రవరి 07 ప్రభాత వార్త**

:నేటి నుండి యూరియా కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా యూరియా యాప్‌లో ముందుగా బుకింగ్ చేసుకున్న తర్వాత మాత్రమే యూరియా బ్యాగులు పొందాలని శనివారం ఏవో పాండురంగ చారి తెలిపారు.యూరియా యాప్‌లో బుకింగ్ పూర్తయిన అనంతరం సంబంధిత ఎరువుల షాప్‌కు వెళ్లే సమయంలో రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, బుకింగ్ ఐడిలను తప్పనిసరిగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ ధృవీకరణ అనంతరమే యూరియా పంపిణీ జరుగుతుందని తెలిపారు.




## ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**మహిళ కడుపులో నుంచి 2కిలోల కణతి తొలగింపు డాక్టర్ రమాదేవి**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**





మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల రమా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఓ మహిళకు శనివారం అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన మునావత్ కవిత అనే మహిళ తీవ్రమైన కడుపునొప్పితో ఆసుపత్రికి వచ్చిందని, వైద్య పరీక్షల్లో ఆమె కడుపులో భారీ సైజులో కణతి ( ఓవరన్ సిస్ట్) ఉన్నట్లు గుర్తించామన్నారు. దీంతో మత్తు డాక్టర్ గీత పర్యవేక్షణలో హుటా హుటిన అదునాతన యంత్ర పరికరాల సాయంతో ఆమెకు శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ కడుపులో నుంచి 2 కిలోలకు పైగా ఉన్న భారీ కణతిని తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రోగి క్షేమంగా ఉన్నారని, కార్పొరేట్ కి ధీటుగా అదునాతన వైద్య సేవలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ రమా దేవి పేర్కొన్నారు.

## విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు పొందాలి

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తివీరప్ప గూడెంలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు ఏ బాధ్యతలు అయితే నిర్వహించారో ఆ బాధ్యతలు భవిష్యత్తులో నిర్వహించే విధంగా కృషి చేయాలని, కష్టపడి ఫలితాలను అనుభవించడం కోసం ప్రయత్నం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత పౌరులుగాఎదగాలన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారారు. ప్రధానోపాధ్యాయులుగా రుత్విక్, ముఖ్యమంత్రిగా సమీర్, విద్యాశాఖ మంత్రి గా జ్యోత్స్న , కలెక్టర్ గా యోగేశ్వరి, సబ్ కలెక్టర్ గా కరిష్మా, డీఈవోగా నిఖిత, ఎంఈఓ గా గౌతమి, ఏ ఏ పి సి చైర్మన్ గా లిఖిత, ఎం.పీ. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అంకిత, పవన్, అరవింద్, దివ్య , హర్షిత ఉపాధ్యాయులు గా వివిధ హోదాలను నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా వివిధ హోదాల బాధ్యులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య యాదవ్, వై.దామోదర్ రెడ్డి, పి. జగదీశ్వర్ రెడ్డి, వి.మాధవి, టి. శ్రీనివాసరెడ్డి, డి. జలరాం, చంద్రకళ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**




మున్సిపల్ ఎన్నికల విధులకు హాజరైయ్యే ఉద్యోగ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని సహాయ ఎన్నికల అధికారి, మిర్యాలగూడ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని బీ ఆర్ అంబేద్కర్ భవనములో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి మాట్లాడారు. మిర్యాలగూడ పట్టణ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ విధానంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులంతా ఈ నెల 8 వ తేదీ సాయంత్రము 5 గంటల వరకు తమ ఓటు వేయవచ్చని అన్నారు.

## హెల్త్ కమిషనర్ కి వినతి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ , సూపర్వైజర్ గా పని చేస్తున్న సిబ్బందికి ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ మేనేజ్ మెంట్ పద్ధతి లో వేతనాలు చెల్లించాలని కోరుతూ శనివారం ఎస్ పీ ఎస్ మెడికల్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం తెలంగాణ హెల్త్ కమిషనర్ కి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. రోగి ఆస్పటల్ అడ్మిట్ అయిన రోగి మొదలు మృత దేహల తరలింపు వరకు అన్ని సేవలు తామే చేస్తున్నామని, మా సేవలు గుర్తించి వేతనాలు పెంచడంతో సెలవులు అలావెన్స్ లు అందించాలని, కాంటాక్ట్ పద్దతిలో కాకుండా ఐ ఎఫ్ ఎం పద్ధతి లో వేతనాలు ఇవ్వాలని కోరినట్లు పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో అధ్యక్షులు కర్రి సైదయ్య, ప్రధాన కార్యదర్శి చిన్న బోస్క నరేష్, శ్రీనివాస్, అనిల్ కుమార్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలి కార్మికులకు హెల్మెట్ల పంపిణి



**మాడుగులపల్లి, ఫిబ్రవరి 07ప్రభాతవార్త**

రోడ్డు భద్రత పై ద్విచక్ర వాహనదారులకు స్వయంగా హెల్మెట్ ధరించి అవగాహన కల్పించి , దాదాపు 100 మంది హమాలి కార్మికులకు హెల్మెట్లను పంపిణి చేసినట్లు ఎస్ ఐ క్రిష్ణయ్య తెలిపారు. పోలీసులు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ, జాతీయ రహదారి రోడ్డు భద్రతలో భాగంగా, ప్రతి ద్విచక్ర వాహనదారుడు తమ ప్రాణ రక్షణ కొరకు తప్పక హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించని వాహన దారులకు, పెట్రోల్ పోయడం జరగదని, నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధనలను ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కఠినం చేయడం జరుగుతుందని. వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమం స్థానిక పోలుసులు, గిడ్డంగులలో పనిచేసే హమాలి కార్మికులున్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం



**మాడుగులపల్లి, ఫిబ్రవరి 07ప్రభాతవార్త**

ఫోషణ అభియాన్ కార్యక్రమం లో భాగంగా శనివారం నాడు బొమ్మకల్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ బొమ్మకంటి కల్పన కిరణ్ పాల్గొని, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, ఇమ్యు నైజషన్ టీకాలను వేసినట్లు. గర్భిణీ లకు, భాలింతలకు పోషక ఆహారం, తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహనా కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమం లో ఉప సర్పంచ్ రజిత, అంగన్వాడీ టీచర్స్ సరిత, వెంకటమ్మ, రత్నమ్మ తదితరులున్నారు.

## అదిగో పులి.. ఇదిగో మేక

**నిజం-అబద్ధం గందరగోళంలో ప్రజలు**

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 07 (ప్రభాత వార్త):**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో పు లి సంచారం వార్తలు గత 15 రోజులుగా వైరల్ అవుతూ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. మొదట యాదాద్రి భువనగిరి జిల్లాలో కనిపించిన పులి కాలు ముద్రలను అటవీశాఖ ధృవీకరించగా, వెంటనే జనగామ జిల్లా దేవరుప్పులలో ఆవును చంపిన ఘటన కూడా నమోదు అయ్యింది. పొలాలలో దొరికిన అడుగుల జాడలను అధికారికంగా నిర్ధారించడంతో భయం మరింత పెరిగింది. ఈ నిజ సంఘటనలను ఆసరాగా తీసుకుని ఆకతాయిలు సోషల్ మీడియాలో మార్ఫింగ్ చేసిన పులి ఫోటోలు, వీడియోలు వైరల్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. చిన్నప్పుడు చదివిన“పులి బాబోయ్ పులి.. పులి వచ్చింది మేకను ఎత్తుకెళ్లింది” అని అరిచినా నమ్మని కథలా, ఇప్పుడు నిజానికి అబద్ధం చేరి ప్రజలను మరింత గందరగోళంలో నెట్టేస్తోంది. హైవే విలేజ్ బోర్డు దగ్గర పులి తిరిగిందంటూ పోస్ట్ చేసిన నకిలీ ఫోటోలు ప్రజల్లో భయాన్ని రెట్టింపు చేశాయి. దీంతో నిజం ఏది? అబద్ధం ఏది? అని ప్రజలు, అధికారులు కూడా అయోమయానికి గురయ్యే స్థితి ఏర్పడింది. తిరుమలగిరి, నాగారం మండలాల్లో పులి సంచరిస్తోందన్న వార్తలు, అనుమానాస్పద ఫోటోలు సోషల్ మీడియాలో వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో జాజిరెడ్డిగూడెం మండల ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి నిజమైన సమాచారాన్ని మాత్రమే పంచుకోవాలి. అలా చేస్తే అధికారులు, పోలీసు శాఖ, అటవీశాఖ కలిసి సమన్వయంగా తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. నకిలీ పోస్టులు, మార్ఫింగ్ ఫోటోలు ప్రజల్లో గందరగోళానికి, అపోహలకు దారితీస్తాయని అధికారులు హెచ్చరిస్తున్నారు.



# సమన్వయంతో సోమప్ప జాతరను జయప్రదం చేయాలి

### తహసిల్దార్ సురగి సైదులు



**నేరేడుచర్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** కాకతీయుల రెడ్డి రాజుల పూజలు అందుకున్న నేరేడుచర్ల మండలంలోని సోమప్ప దేవాలయంలో ఈనెల 15న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వ యంతో విజయవంతం చేయాలని నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు కోరారు, ఆయన శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమప్ప జాతర విజయవంతం కోసం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లను చేయాలని సూచించారు, బురుగుల తండా నుండి సోమప్ప రహదారిలో ఉన్న విద్యుత్ స్తంభాలకు రాత్రి సమయంలో భక్తుల సౌకర్యార్థం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని బూర్గుల తండా సర్పంచ్ బానోతు నాగు నాయక్ కోరారు, విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండరని కనీసం జాతర సమయంలోనైనా విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా అందుబాటులో ఉంటూ సేవలందించాలని సోమవారం సర్పంచ్ రహీం సమావేశం దృష్టికి తెచ్చారు, సోమప్ప దేవాలయం వద్ద పారిశుద్ధం పనులను, తాగునీరును పంచాయతీరాజ్ శాఖ చేపడుతుందని ఎండిఓ డి సోమ సుందర్ రెడ్డి వెల్లడించారు, భక్తులకు వైద్య సేవలు అందించడం కోసం రెండు రోజులపాటు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని వైద్యాధికారి సీతామాలక్ష్మి తెలిపారు, 108 వాహనాన్ని కూడా అందుబాటులో ఉంచుతామన్నారు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ భక్తులకు త్వరితగతిన దర్శనం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, దేవాదాయ శాఖ మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి, ఎంపీ ఓ నాగరాజు, ఫోర్ మెన్ కృష్ణ, సబ్ ఇంజనీర్ జీ నాగరాజు, కార్యదర్శులు స్వరూప అరుణశ్రీ, డైరెక్టర్ ఆర్ సైదా తదితరులు పాల్గొన్నారు

# యాప్ లు వద్దు.... రైతులకు యూరియా ఇవ్వండి

### సిపిఐ డిమాండ్



**గరిడేపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** రైతులకు యాప్ లు వద్దని అవసరమైన యూరియా ఇబ్బందులు లేకుండా అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యూరియా విషయంలో రైతులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ మండల సిపిఐ ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం ప్రభుత్వం ఇటీవల ఒక యాప్ ను ఏర్పాటు చేసి రైతులు దాని ద్వారా బుకింగ్ చేసుకోవాలని చెప్పడంతో ఇబ్బందులు మొదలయ్యాయని తెలిపారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గుతో తలదించుకోవాలని ఆయన ఆరోపించారు. వేసంగి సీజన్లో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకుండా అష్ట కష్టాలను పెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. రైతుల పడుతున్న ఇబ్బందులు కళ్ళ ఎదుట కనబడుతున్న పాలకులకు చీమకుట్టినట్లైనా లేదని విమర్శించారు. యాప్ ల, బుకింగ్ల పేరుతో యూరియాని ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టడం సరైనది కాదన్నారు. గతంలో ఎన్నడూ కూడా రైతులు ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని తెలిపారు. రైతులకు బుకింగ్ చేసుకోవడం రాక ఇతర వ్యక్తులతో బుకింగ్ చేయించినప్పటికీ, అది వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫర్టిలైజర్ల షాపులలో యూరియా తీసుకురావాలంటే రైతులు చాలా కష్టపడాల్సి వస్తుందన్నారు. యూరియా సరైన సమయంలో పొలానికి వేయక, దిగుబడి తగ్గిపోతుందనీ రైతులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. పాలకులు ఇప్పటికైనా స్పందించి యాప్ ల, బుకింగ్ లతో సంబంధం లేకుండా ఫర్టిలైజర్ల దుకాణాల ద్వారా రైతులకు సరిపడా యూరియాను అందించి ఇబ్బందులను తొలగించాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అనంతరం తహసిల్దార్ స్రవంతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, నాయకులు పోకల ఆంజనేయులు, షేక్ నబి సాహెబ్, పోకల సాంబయ్య, ఆదినారాయణ, నరేష్, లింగయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

**హుజూర్ నగర్ క్రైమ్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:** హుజూర్ నగర్ పురపాలక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కౌన్సిలర్ పోటీలో ఉన్న అభ్యర్థులు సహకరించాలని సి ఐ చరమందరాజు అన్నారు . మున్సిపల్ ఎన్నికల్లో పోటీలో ఉన్న వివిద పార్టీల అభ్యర్థులకు పోలీసు స్టేషన్ ఆవరణలో శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎన్నికల ప్రచారం , ఓటింగ్ సమయంలో ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గతంలో గొడవలు ఉన్న వారిని తహసీల్దార్ ఎదుట బాండ్ ఓవర్ చేసినట్లు చెప్పారు . అనంతరం పట్టణంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా సి ఐ మాట్లాడుతూ పట్టణ ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, ప్రజల రక్షణే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం అయ్యేలా సహకరించాలని సి ఐ చరమందరాజు కోరారు . ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు బండి మోహన్ బాబు , చింతలపాలెం ఎస్ ఐ సురేందర్ రెడ్డి , కానిస్టేబుళ్లు ,హోం గార్డులు పాల్గొన్నారు .



# రైతులకు సవాలుగా మారిన యూరియా యాప్

### యాప్ ను రద్దు చేసి ఆధార్ కార్డుతో యూరియా ఇవ్వాలి

### కిష్టిపాటి అంజిరెడ్డి బిఆర్ఎస్ అధ్యక్షుడు

**పాలకవీడు ఫిబ్రవరి,07, ప్రభాతవార్త** యూరియా యాప్ వలన రైతులు తీవ్ర వత్తిడికి లోనవుతూన్నారని మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. మండలంలో యూరియా కొరత వలన ఇబ్బంది పడుతున్న పలువురు రైతులతో ఆయన మాట్లాడారు. పొలం సాగులో వున్నా డిఎస్ పెండింగ్ వున్న పొలాలకు ఆన్లైన్లో యూరియా బుకింగ్ కావడం లేదని. అలాంటి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండి పడ్డారు. అస్సలు యూరియా యాప్ ఎవరికి ఉపయోగమని ప్రశ్నించారు. రైతులను యూరియా అదునుకు చల్లు కోవడం పెద్ద సవాలుగా మారిందన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆధార్ కార్డుతో యూరియా బస్తాలు తెచ్చుకొనే పద్ధతిని అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు .






# విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు మెరుగు పరచుకోవాలి



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యా తో పాటు వివిధ రంగాల్లో రాణించడానికి అవసర మైన నైపుణ్యాభివృద్ధి అవకాశాలను మెరుగుపరుచుకుని రాణించేలా కృషి చేయాలని మహీంద్రా కంపెనీ మాస్టర్ ట్రైనర్ బూరుగు రమేష్ అన్నారు హుజూర్‌నగర్ పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న మహీంద్రా ప్రైడ్ క్లాస్ రూమ్స్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రైవేట్ రంగంలో రాణిం చేందుకు అవసరమైన స్కిల్స్ నేర్చుకోవడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఉంటాయ ని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రామారావు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరి మితం కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్, ఇంట ర్వ్యూ స్కిల్స్ పెంపొందించు కోవాలని సూచించారు. మహీం ద్రా ప్రైడ్ వంటి సంస్థలు విద్యా ర్థుల భవిష్యత్తుకు చక్కని అవగాహన కార్యక్రమం నిర్వహించడం పట్ల ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునంద ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ ఎస్. ప్రియాంక, టాస్క్ కో ఆర్డినే టర్ బి. శ్రీని వాస్ అకడమి క్ అండ్ ఎగ్జా మినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ ధూపటి నాగేశ్, అధ్యాపక బృందం ఎస్ బాలరాజు బి నాగార్జున డాక్టర్ జె వెంకటే శ్వర్లు వి లక్ష్మీనారాయణ శ్రీనివాస్, నిఖిల్ వర్మ క్రాంతి కుమార్ మాలతి, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీవిష్ణుసహాస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 07 ప్రభాతవార్త**



స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో శనివారం సందర్భముగా శ్రీవిష్ణుసహాస్రనామ పారాయణములు, కుంకుమార్చనలు, అభిషేకములు, ఆరాధనలు, హారతులు, దైవ నామస్మరణభజనలు, గుడిసేవలు వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనక్రిష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 07** సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సేవ సమితి క్యాలెండర్ ను శనివారం నార్కెట్ పల్లి తహశీల్దార్ వెంకటేశ్వర్లు అవిష్క రించారు. ప్రజలకు సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సమితి సేవలు అందించాలని ఆయన అన్నారు. ఆవిష్కరణ అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ శ్రీనివాస్, ఎం డి ఓ కార్యాలయం లో రజిత, ఎం పి ఓ సుధాకర్, నార్కెట్ పల్లి పంచాయతీ సెక్రెటరీ సుభానోద్దిన్, వ్యయసాయ అధికారి కార్యాలయములో, పోలీస్ స్టేషన్ నందు, హై స్కూల్ నందు, వివిధ కార్యలయలకు క్యాలెండర్ అందజేసి సమాచార హక్కు చట్టం ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ప్రధాన కార్యదర్శి షబ్బీర్ హుస్సేన్, రాష్ట్ర కోశాధికారి అద్దంకి శ్రీశైల చారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మండల అధ్యక్షులు గద్దరు వెంకన్న, గౌరవ అధ్యక్షులు అహ్మెద్ పటేల్ ,యసింఖాన్, కార్యకర్తలు ఉప్పరి స్వామి , శివకవి కోటేశ్వర్, కత్తుల దాస్, ఉప్పరి యాదయ్య, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటును అమ్ముకుంటే బ్రతికున్న చచ్చినట్టే : జిల్లా కలెక్టర్



.. రాజాపేట (యాదరిగిగుట్ట) ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

ఓటర్లు ఓటు హక్కును అమ్ముకుంటే మనిషి బ్రతికున్న చచ్చినట్టే అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం ఓటు హక్కు లో భాగంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ లు అభివృద్ధి చెందాలంటే వార్డుల కోసం పాటుపడే నాయకులని ఎన్నుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో డి.ఆర్.డి.ఓ నాగిరెడ్డి, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రామలింగం , ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో తహసిల్దార్ శ్రీనివాస్, కమిషనర్ అంజన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా ఓటర్లతో తమ ఓటును డబ్బుకు ,మద్యానికి, ఇతరత్ర ప్రలోభాలకు లొంగకుండా నిజయమైన , ఒక మంచి వార్డు మెంబర్ ను ఎంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కుప్రజాస్వామ్య పునాది అని,ఓటరు గా నమోదు అయిన ప్రతీ ఒక్కరు ఓటు వేయాలన్నారు. ఓటు హక్కు వినియోగం, అవగాహన ర్యాలీలు చేయడం వలన మార్పువస్తుందన్నారు. ఇప్పుడు విద్యార్థుల కావొచ్చు కానీ రాబోయే రోజుల్లో విద్యార్థులందరూ ఓటర్ లు అవుతారన్నారు. ఓటర్లు డబ్బులకు , మద్యానికి ,గిఫ్ట్ లకి, బిర్యానీకి లేక వేరే ఇతర కానుకలలు ఇచ్చేవారికి ఓటు వేస్తే ఎన్నికల తర్వాత గెలిచిన అభ్యర్థిని వార్డు అభివృద్ధి పై అడిగే హక్కుని కోల్పోతాం అన్నారు. మీ ఇంట్లో లేదా మీరు కలిసి పని చేసే చోట మంచి నాయకులను ఎంచుకోవడం వలన మన వార్డు లు అభివృద్ధి చెందుతుందని చర్చించుకోవాలన్నారు. అభ్యర్థులు ఇచ్చే ప్రలోభాలకు లోబడకుండా ఒక మంచి వ్యక్తిని అందరూ మెచ్చే విధంగా ఎంచుకోవాలన్నారు. ఎవరికి ఓటు వేస్తే మనకి ఉపయోగం ఉంటుందని, అవసరానికి ఎవరైతే అందుబాటులో ఉంటారో, ఎవరు అభివృద్ధి చేస్తారో వారికి ఓటు వేసేలా అందరూ కలసి చర్చించుకోవాలన్నారు. ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడం వలన వార్డు ల అభివృద్ధిలో ముందు వుంటాయని తెలిపారు. మీరు మీ వార్డులలో కూడా మా ఓటు ని అమ్ముకోము స్వచ్ఛందంగా ఓటు ని వినియోగించుకుంటాం అని బోర్డులు ఏర్పాటు చేయాలి అన్నారు.

## ఉన్నత పాఠశాలను సందర్శించిన ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం..

.. రాజాపేట ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అకడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా డీఈఓ జిల్లా స్థాయిలో ఉన్నత పాఠశాలల సూపర్ విజన్ కోసం మూడు అకాడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీంలను ఏర్పాటు చేయగా అందులో భాగంగా వీరారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి సత్యం ఆధ్వర్యంలోని ఇన్స్పెక్షన్ టీం రాజాపేట ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉదయం వేళలో ఉపాధ్యాయుల తరగతులను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని నోటు పుస్తకాలను పాఠ్యప్రణాళికలను పరిశీలించారు. భోజన విరామ అనంతరం అడ్మినిస్ట్రేటివ్ అంశాలను ముఖ్యంగా పీఎం పోషన్ లో భాగమైన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు సంతృప్తి వ్యక్త చేశారు. అనంతరం ఎఫ్. ఎ 1, ఎఫ్. ఎ 2, ఎఫ్. ఎ 3,ఎస్. ఎ 1 పరీక్షల పేపర్లను, రికార్డులను పరిశీలించారు ,ఇతర రికార్డులను పరిశీలించారు .అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి బృందం గమనించిన అంశాలను గూర్చి పాఠశాలలో ఉన్న వసతులను గూర్చి వాటి వినియోగం గూర్చి టీమ్ గమనించిన, సవరించాల్సిన అంశాలను గురించి వివరించారు. ఈ విషయాలన్నింటినీ ఒక నివేదిక రూపంలో డీఈఓ కి అందజేస్తామని, రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ఆన్లైన్లో నమోదు చేస్తామని తెలిపారు, ఈ సమావేశంలో రాజాపేట ఎంఈఓ చందా రమేష్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు ఇన్స్పెక్షన్ టీం కు సారధ్యం వహించిన బండారి సత్యం, టీం సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీపీఎం పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరిక



ఆలేరు, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త :

సీపీఎం పార్టీ యువజన సంఘానికి చెందిన పలువురు నాయకులు శనివారం మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడంలో చేరిన నాయకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఆశించిన అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అక్రమ సంపాదనతో ప్రజాస్వామ్యాన్ని కూనిచేసే విధానాలు అవలంబిస్తున్నారని, ఉదాహరణగా అభ్యర్థులను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో డీవైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి మంగ అరవింద్, సీపీఎం నాయకులు మంగ మోనిక, మొగిలి పాక కృష్ణ, పర్రె దయాకర్, గంధ మల్ల శోభన్ బాబు, యువజన సంఘం నాయకులు శ్రావణ్, ఉదయ్, కార్తీక్, వంశీ, భరత్, నాని, భాను బాబు, చింటూ, చరణ్, శివ, భరత్, వికాస్ లతో పాటు మరో వంద మంది చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, నాయకులు కొలుపుల హరినాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బింగి లత రవి, 4వ వార్డు అభ్యర్థి బీజని కళ్యాణి మధు, 3వ వార్డు అభ్యర్థి యాట శివ, 2వ వార్డు అభ్యర్థి మోతే కనకమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నేల ఆరోగ్య కార్డుల పంపిణీ



తుర్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం కార్యక్రమంలో భాగంగా 125 మంది రైతుల నేల ఆరోగ్య కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ జెస్సీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో 125 మంది రైతుల పొలాల నుండి మట్టి నమూనాలు తీసి వాటిని రాజేంద్రనగర్ మట్టి పరీక్షల ల్యాబ్ కు పంపించడం జరిగిందని, ల్యాబ్ లో వాటి పరీక్షలు జరిపి వాటికి ఇప్పుడు నేల ఆరోగ్య కార్డులు ఉత్పత్తి చేయబడిందని అన్నారు. ఈ నేల ఆరోగ్య కార్డులో రైతు పొలంలో ఉన్న భూసారం ఫలితాలు ,పోషకాలు పరిణామం తక్కువ లేదా ఎక్కువ ఉన్నాయో అని తెలుస్తుందని ,ఈ కార్డులో ఉన్న ఫలితాలను బట్టి రైతు ఎంత ఎరువులు తీసుకోవాలో తెలుస్తుందని, ఆ భూమి ఏ పంటకు ఉపయోగపడుతుందో తెలుస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అవగాహన

రాజాపేట ఫిబ్రవరి 7 ప్రభాతవా

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారిచే ఆర్థిక అక్షర సేత కార్యక్రమం ఎంఈ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా రాజపేటలో గురుకుల కళాశాలలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకుకు సంబంధించి, ప్రధానమంత్రి నుంచి వచ్చినటువంటి పథకాలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, భీమా యోజన, అటల్పిన్షన్ యోజన పథకం,సైబర్ మోసాలపై విద్యార్థులకు పాటల ద్వారా మాటలు ద్వారా మ్యాజిక్ షో ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ నాగలక్ష్మి, బ్యాంకు సిబ్బంది, పాఠశాల హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయులు మరి కళాజాత బృందం రాఘవేంద్ర బద్రీనాథ్ పాల్గొన్నారు.




## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల బహుకరణ



తుర్కపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గ్రామ 5వ వార్డు సభ్యుడు నజీర్ సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచ్ సోమల వెంకటేష్, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ లు విద్యార్థులకు ప్యాడులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి మండలం, జిల్లాలో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలకు ఏ అవసరం ఉన్న గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అన్ని విధాలుగా సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు

## నీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాం

తుర్కపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవా ర్త



గ్రామంలో నీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి రెండు చిన్న ట్యాంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబానికి రెండు నల్లా కనెక్షన్లు ఉంటే ఒకటి తొలగించడం జరుగుతుందని అన్నారు. పరిశుభ్రత ప్రణాళిక ప్రకారం చేయాలని, గ్రామ అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చూస్తామని అన్నారు. గ్రామ దేవతల దేవాలయాలకు పర్మినెంట్ గా విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తామని, మహిళా సంఘ భవన నిర్మాణం చేపడతామని పలు తీర్మానాలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిట్ట బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, వార్డు సభ్యులు బాల హరీష్, నల్లరాజు, గుంటి రాజు, ధ్యాన బోయిన నవీన్, కారోబర్ ఎరుకల స్వామి గౌడ్ ,గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు ,మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

తుర్కపల్లి (మోటకొండూర్ ),ఫిబ్రవరి 7 ప్రభాత వా ర్త

మోట కొండూరు మండలం చాడ గ్రామానికి చెందిన మల్గ శివయ్య



ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను శనివారం మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# తిరుమలగిరి మున్సిపల్ లో జోరుగా డబ్బులు పంపిణీ

కూలీల పేర్లతో డబ్బులు పంపిణీ చేస్తున్న నాయకులు.

.తిరుమలగిరి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త.

తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికలలో తమ అభ్యర్థులు తమకే ఓటు వేయాలని తమకే ఓటు వేయాలని పార్టీల నాయకులు ఓటర్లను కూలీలుగా మార్చి డబ్బులు పంపిణీ చేస్తున్నారు మున్సిపాలిటీలో 15 వార్డులలో జోరుగా ప్రచారాలు చేస్తూ ప్రచారంలో పాల్గొన్న వారికి డబ్బులు మరియు మద్యం పంపిణీ చేస్తున్నారు దీనిపై నిఘా విభాగాలు ఏమాత్రం పని చేయడం లేదని ప్రజలు చర్చిస్తున్నారు ఎన్నికలు సమీపిస్తున్న వేళ అభ్యర్థులు ఒకరికి మీద ఒకరు జోరుగా ప్రచారాలు చేసుకుంటూ ఆ పార్టీ కన్నా ఈ పార్టీ ఎక్కువగా ప్రచారంలో పాల్గొన్న వారికి డబ్బులు పంచుతున్నారని మున్సిపాలిటీ ప్రజలు చెప్పున్నారు ఇలాగా ప్రజలను డబ్బులకు ఆశ పెట్టి ప్రచారాల్లో పాల్గొనేటట్టు వివిధ పార్టీల నాయకులు



చేస్తున్నారని ప్రజలు అంటున్నారు వీటన్నిటిపై ఎలక్షన్ అధికారులు వివిధ పార్టీల నాయకులు పైసలు మద్యము పంచకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు జిల్లా ఎన్నికల అధికారులను కోరుతున్నాను.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తరలించొద్దు

తుంగతుర్తి. ఫిబ్రవరి 7. ప్రభాతవార్త.




కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని డిమాండ్ చేస్తూ శనివారం అఖిలపక్షల ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ సంఘం అసిస్టెంట్ సెక్రెటరీ కయూమ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ తుంగతుర్తి ప్రాంతంలో సరైన వసతులు లేవనే సాకుతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను వేరే ప్రాంతానికి తరలిస్తామంటే ఊరుకునేలేదని హెచ్చరించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలకు నూతన ప్రభుత్వ భవనాన్ని మంజూరు చేయాలని సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తడకమళ్ళ రవికుమార్, గొపగాని రమేష్, నారాయణదాసు నాగరాజు, ఉప్పుల నాగమల్లు బొజ్జ సాయికిరణ్, సాయి కృష్ణ , మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత




మద్దిరాల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ వీరన్న తెలిపారు. మండల పరిధిలోని గోరెంట్ల స్టేజ్ వద్ద జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన శీలం లక్ష్మయ్య అను వ్యక్తి తన సొంత ట్రాక్టర్ గిటి29 1616తో జాజిరెడ్డిగూడెం నుండి గోరెంట్ల గ్రామం కు ఇసుక తరలిస్తుండగా గోరెంట్ల స్టేజ్ వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

## విద్యార్థులకు వాటర్ బాటిల్ లు పంపిణీ

మోతె ఫిబ్రవరి 7 ప్రభాత వార్త..

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి , కొండ లక్ష్మయ్య



మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో, అంగన్వాడి కేంద్రంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కొండా లక్ష్మయ్య మనవరాలు కొండా ఆద్య పుట్టినరోజు పురస్కరించుకొని విద్యార్థులకు కాపర్ వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు. రానున్న వేసవి కాలంలో విద్యార్థులు తగినంత నీరు త్రాగి ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. 20 వేల రూపాయల విలువచేసే కాపర్ వాటర్ బాటిలను 72 మంది విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు కేకు కోసి ఆధ్యాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కొండా లక్ష్మయ్య పాఠశాల అభివృద్ధి చైర్మన్ గా ఉంటూ తన వంతుగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరయ్య, కార్యదర్శి బక్కయ్య, ఉపాధ్యాయులు అంజయ్య, రవీందర్, యూస్నీ రాణి, శిరీష, అంగన్వాడీ టీచర్ లావణ్య, సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## ఏసుదాసు మృతి పార్టీకి తీరని లోటు

అడ్డగూడూరు, ఫిబ్రవరి 07 (ప్రభాత వార్త):



అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఏసుదాసు ఇటీవల మృతి చెందడంతో, శనివారం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి, పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏసుదాసు పార్టీకి చేసిన సేవలను డా. కిశోర్ కుమార్ గుర్తుచేసుకుని, వారి మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, సర్పంచ్ మందుల రేణుక-కిరణ్, ఉపసర్పంచ్ తోట కృష్ణారెడ్డి, నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, పోగుల నర్సి రెడ్డి, కమ్మంపాటి నరేష్, దర్శనాల మహేందర్, తోట భాస్కర్ రెడ్డితో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## అర్వపల్లి బ్రహ్మోత్సవాల్లో అలరించిన హనుమంతసేవ

జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 07 (ప్రభాత వార్త):



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా హనుమంత సేవ వైభవంగా జరిగింది. హనుమంత వాహనంపై స్వామి, అమ్మవార్లను భజంత్రుల నినాదాలు, వేద మంత్రోచ్చారణలు మధ్య పుర వీధుల గుండా ఊరేగించడంతో ప్రాంతమంతా దైవానుభూతితో మార్మోగింది. భక్తుల హరివిల్లు నినాదాలు, శంఖధ్వనులు ఉత్సవాలను మరింత అద్భుతంగా మార్చాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,పాలక వర్గ సభ్యులుశ్రీధర్ రెడ్డి, జెర్రిపోతుల సోమయ్య, అర్చకులు రాంబాబు, ఆనంద్, పవన్, వరద చార్యులు, వెంకట నరసింహ చార్యులు భరత్ కుమార్ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనం కోసం తరలి వచ్చి హనుమంత సేవను వీక్షి ంచి ప్రత్యేక మంగళారతులు చేశారు

## అన్నారం లోని శ్రీరామ ఫెర్టిలైజర్ లైసెన్స్ సస్పెండ్

తుంగతుర్తి . ఫిబ్రవరి 7.(ప్రభాత వార్త):



పరిధిలోని అన్నారం గ్రామంలోని శ్రీరామ ఫర్టిలైజర్ దుకాణం లైసెన్సు సస్పెండ్ చేసినట్లు ఏ డి ఏరమేష్ బాబు తెలిపారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూరియా అమ్మకాలను యాప్ ద్వారా బుక్ చేసిన తర్వాత అమ్మాలని నియమాల్ని పెట్టిన ఆ నియమాలను అతిక్రమించి యాప్ లో బుక్ చేయకుండానే అమ్మిన కారణంగా లైసెన్స్ సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఏ డీలర్ అయినా. యూరియా యాప్ లో రైతులు బుక్ చేసుకున్న తర్వాతనే తన ఈపాస్ మిషన్ ద్వారా నమోదు చేసి రైతులకు విక్రయించాల్సి ఉంటుందన్నారు. చాలామంది ఈ విధానాన్ని అమలు చేయకపోవడం సరికాదన్నారు .ప్రతి దుకాణం యజమాని రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని స్టాక్ రిజిస్టర్ సరిపోయే విధంగా ఉండాలని తెలిపారు. మందులను కూడా నమోదు చేసి ఉంచాలన్నారు లైసెన్స్ డీలర్ ల వద్దనే పురుగుమందులను కొనుగోలు చేయాలని తెలిపారు .ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా యూరియాను కానీ పురుగుల మందులను కానీ విక్రయిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త :



మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలో మున్సిపల్ ఇన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డుల లో పర్యటించి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని అన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి భువనగిరి ఖిల్లా పై గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓట్లు చీలకుండా.. గెలుపే లక్ష్యంగా

## స్టార్ క్యాంపెనర్ షెడ్యూల్ పై పార్టీల ఫోకస్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. ఓట్లు చీలకుండా గెలుపు సాధించాలన్న లక్ష ్యంతో ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని స్థాయిల్లో వ్యూహాలు అమలు చేస్తున్నాయి. అభ్యర్థుల ఎంపిక మొదలుకొని ప్రచార నిర్వహణ వరకు ప్రతి అంశంపై అధిష్ఠానం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.స్టార్ క్యాంపెనర్ల షెడ్యూల్‌పై పార్టీల ఫోకస్ పెరిగింది. రాష్ట్ర స్థాయి నేతలు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో వరుస సభలు, రోడ్ షోలు నిర్వహిస్తూ బలబలాల ప్రదర్శనకు ప్రధాన పార్టీలు సిద్ధమవుతున్నాయి. పట్టణాలు, కీలక వార్డులను గుర్తించి అక్కడ భారీ ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు.ప్రచారాన్ని ముమ్మరం చేసిన పార్టీలు ఇంటింటి ప్రచారం, వార్డు వారీ సమావేశాలు, కాలనీ లెవల్ కమిటీలతో ఓటర్లను చేరువ చేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. స్థానిక సమస్యలు, పట్టణాభివృద్ధి, మౌలిక వసతులు, ప్రభుత్వ పథకాలు ప్రచారంలో ప్రధాన అస్త్రాలుగా మారాయి.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 359 వార్డు స్థానాలకు 1,614 మంది అభ్యర్థులు బరిలో ఉండటంతో పోటీ తీవ్రంగా మారింది. చాలా చోట్ల త్రిముఖ, చతుర్ముఖ పోటీ నెలకొనగా, స్వల్ప ఓటింగ్ తేడాలే ఫలితాలను నిర్ణయించే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, ఎన్నికల సమీపంలో చోటు చేసుకుంటున్న కండువాల మార్పిడి రాజకీయాలు అభ్యర్థుల్లో కలవరం రేపుతున్నాయి. కొందరు ఆశావహులు చివరి నిమిషంలో పార్టీ మారడంతో స్థానికంగా సమీకరణాలు మారుతున్నాయి. దీంతో ఇప్పటికే టికెట్లు పొందిన అభ్యర్థులు అప్రమత్తమై తమ ప్రచారాన్ని మరింత దూకుడుగా కొనసాగిస్తున్నారు.అధికార యంత్రాంగం కూడా ఎన్నికల నిర్వహణపై దృష్టి సారించింది. పోలింగ్ కేంద్రాల భద్రత, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించే దిశగా జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.మొత్తంగా ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు రాజకీయ పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారడంతో, పోలింగ్ రోజు దగ్గరపడుతున్న కొద్దీ ప్రచార హోరు, రాజకీయ ఉత్కంఠ మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

## మోత్కూర్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే

**గుండాల (మోత్కూర్,) ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):**

మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతున్నదని, మోత్కూర్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని రాష్ట్ర మంత్రి సీతక్క స్పష్టమైన పిలుపునిచ్చారు. శనివారం మోత్కూరులో నిర్వహించిన విస్తృత ఎన్నికల ప్రచార సభలో ఆమె పాల్గొని ఉత్సాహభరితంగా ప్రసంగించారు.ప్రజల మాటకు విలువ ఇచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ పేదలకు సన్న బియ్యం అందిస్తున్నామని, రైతులు, గృహ వినియోగదారులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా కల్పిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే పాలన కాంగ్రెస్‌దేనని అన్నారు.మాటల రాజకీయాలు కాకుండా చేతల్లో కనిపించే పాలన కాంగ్రెస్ ప్రత్యేకతని ఆమె పేర్కొన్నారు. మహిళలు, రైతులు, కార్మికులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష ్యంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు భరోసా, భద్రత, అభివృద్ధి అన్నీ సమపాళ్లలో లభిస్తున్నాయని చెప్పారు.రానున్న మున్సిపల్ ఎన్నికలు మోత్కూర్ భవిష్యత్తును నిర్ణయించేవేనని, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించగల శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని మంత్రి సీతక్క అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి మోత్కూర్ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పాల్గొని మాట్లాడుతూ, మోత్కూర్ పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమని అన్నారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మోత్కూర్ మున్సిపాలిటీని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష ్యమని స్పష్టం చేశారు.ఈ ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం నేతలు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్‌కు మద్దతుగా నినాదాలతో సభను హోరెత్తించారు.

## అధునాతన ల్యాప్రోస్కోపిక్ గైనకాలజీ శస్త్ర చికిత్స యశోద హాస్పిటల్స్ వైద్యబృందం

**..మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

అధునాతనల్యాప్రోస్కోపిక్ గైనకాలజీ శస్త్ర చికిత్సతో భారీ గర్భాశయ ఫైబ్రాయిడ్ ను విజయవంతంగా హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ వైద్యబృందం నేతృత్వంలో తొలగించడం జరిగిందని హాస్పిటల్ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ జ్యోత్స్న తెలిపారు. శనివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 40 ఏళ్ల పైబడిన మహిళలకు గర్భాశయ ఫైబ్రాయిడ్లు ఏర్పడుతున్నాయని, వీటికి ప్రతి ఏడాది వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం తో ఆరోగ్య సమస్యలు లేకుండా చూసుకోవచ్చన్నారు. ఫైబ్రాయిడ్లు ఏర్పడినట్లయితే ముందుగా క్యాన్సర్ టెస్ట్ కు శాంపిల్ పంపించి నిర్ధారణ అయ్యాక క్యాన్సర్ లేని వారికి కేవలం ఫైబ్రాయిడ్లు మాత్రమే తొలగించడం జరుగుతుందని, క్యాన్సర్ ఉన్నట్లయితే గర్భాశయం తొలగించాల్సి ఉంటుందని సూచించారు. మారుతున్న ఆహారపు అలవాట్ల వలన జన్యు సమస్యల వలన ఈ ఫైబ్రా ఇడ్లు ఏర్పడే అవకాశం




ఉంటుందని, వీటిని సరైన సమయంలో గుర్తించి చికిత్స చేయించుకుంటే ఎటువంటి ముప్పు ఉండదని తెలిపారు. ఈ శిబిరంలో 50 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె .శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదురు,పి ఆర్ ఓ వాసుకిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బుద్ధవనం వద్ద రోడ్డు ప్రమాదం వ్యక్తికి తీవ్ర గాయాలు

**.నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 7**



బుద్ధవనం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడ ఉన్న ప్రత్యక్ష సాక్షుల సమాచారం మేరకు కోటి అనే వ్యక్తి బైక్‌పై ప్రయాణిస్తుండగా ఎదురుగా వస్తున్న కారు లైట్లు కళ్ళలో పడటంతో అదుపుతప్పి పడిపోయి తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వగా. స్పందించిన 108 సిబ్బంది ఈఎంటీ గోవర్ధన్, పైలట్ శంకర్ సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం స్థానిక కమలానెహ్రూ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రైల్వే ప్రైవేటీకరణ ఆపాలి

**కాజీపేట ఫిబ్రవరి07(ప్రభాత వార్త)**

సిఐటియు కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ప్రభుత్వ రైల్వే రంగాన్ని రక్షి ంచుకునేందుకు పోరాటం ఉధృతం చేస్తాం.రైల్వే ప్రైవేటీకరణ ఆపాలని, రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రకల్పించాలని,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, జనరల్ బోగీల సంఖ్యను పెంచాలని, డిమాండ్ చేస్తూ కాజీపేట రైల్వే స్టేషన్ ముందు నిరసన ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల.రమేష్ ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో రైల్వేలను ప్రైవేటీకరణ చేస్తున్నారు. ప్రైవేట్ రైలు కేవలం ఆదాని, అంబానీల, లాంటి కార్పొరేట్ల కోసమే,వారి లాభాల కోసమే తీసుకొస్తుంది. ఇప్పటికే అనేక రైల్వే స్టేషన్లను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించిందన్నారు. దీనివల్ల రైల్వే ప్రయాణికులు, ఉద్యోగులు, కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తున్నది, కాజీపేట రైల్వే స్టేషన్లలో పార్కింగ్ ఫీజులు విపరీతంగా పెంచేసిప్రయాణికులను,దోచుకుంటున్నారు. నాసిరకపు క్యాంటీన్లు ఆకాశాన్ని అంటే ధరల్లో ఆహార పదార్థాలను అమ్ముతూ ప్రయాణికులను,దోసుకుంటున్నదన్నారు.

# చౌటుప్పల్ వార్త



## పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

**నిడమనూరు ప్రభాత వార్త ఫిబ్రవరి7**

మండల కేంద్రంలోని పూర్వ విద్యార్థులు పదవ తరగతి20042005 బ్యాచ్ విద్యార్థులు నిడమనూరుకు చెందిన గుండు సంధ్యకు తన భర్త గుండు రాజు ఇటీవల కాలంలో మరణించడంతో గుండు సంధ్య కు 49500/ రూపాయలు తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేశారు. తోటి స్నేహితులు మాట్లాడుతూ ప్రభుత్వము భర్త చనిపోయిన సంధ్యను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో. కొమ్ముగోని శ్రీను, నాగరాజు, కోటయ్య, సంధ్యారాణి, సుందరయ్య వినోద్, వెంకన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలి

**ప్రభాతవార్త సుబేదారి:**

హనుమకొండ జిల్లాస్థాయి సీఎం కప్ 2025 పోటీలు ఈనెల 9,10



తేదీల్లో జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని, ఈ పోటీలను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. శనివారం హనుమకొండ జె ఎన్ ఎస్ స్టేడియంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 9 10 తేదీల్లో జరిగే హనుమకొండ జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల విజయవంతం కోసం ఈ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9వ తేదీన అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, యోగ, క్యారం, చెస్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, నెట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టైక్వాండో, ట్రయ్ తలాన్ క్రీడాంశంలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే 10వ తేదీన ఫుట్ బాల్, కరాటే, బేస్ బాల్, బాక్సింగ్, సైక్లింగ్, జూడో, కిక్ బాక్సింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, వుషు, జిమ్నాస్టిక్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్కేటింగ్, బ్యాడ్మింటన్, సాఫ్ట్ బాల్, పారా గేమ్స్ లో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అందరి సమక్షంలో 16 మండలాలు వాలీబాల్, ఖో ఖో కబడ్డీ క్రీడాంశంలో డ్రాలు తీశారు.అలాగే ఆర్చరీ, అత్య పత్యా, బిలియర్డ్ అండ్ స్నూకర్, కనోయింగ్ అండ్ కయాకింగ్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, మాల్కంబ్, పికిల్ బాల్, రోయింగ్, సెయిలింగ్, సెపక్ తక్రా, షూటింగ్, స్క్వాష్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశంలో సెలక్షన్స్ మాత్రమే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గేమ్ కు కమిటీ వేశామని, వీరు బాధ్యతగా తీసుకొని పోటీల విజయవంతానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, సపక్ తాక్ర అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సాంబయ్య, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి తాబేటి రాజేందర్, అత్య పత్యా అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామ్ రెడ్డి, పీడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ ప్రశాంత్, వివిధ సంఘాల ప్రతినిధులు, పీడీ, పీఈటీలు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధికి నిజాయితీ నాయకులే అవసరం

**కలెక్టర్ ఎం .హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:**




మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే ప్రజల కోసం పని చేసే నిజాయితీ గల నాయకులను వార్డుల నుంచి ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ఓటు హక్కుపై అవగాహన కల్పించే స్వీప్ కార్యక్రమాలు శనివారం నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాలు యాదగిరిగుట్ట, భువనగిరి, ఆలేరు, మోత్కూర్, పోచంపల్లి, చౌటుప్పల్ మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించామని తెలిపారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, భువనగిరి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, ఆలేరు మున్సిపాలిటీలో ఆర్డీవో కృష్ణారెడ్డి, మోత్కూర్ మున్సిపాలిటీలో అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్, పోచంపల్లి మున్సిపాలిటీలో తహసిల్దార్ శ్రీనివాస్, కమిషనర్ అంజన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. తమ ఓటును డబ్బుకు, మద్యానికి, గిఫ్టులకు, బిర్యానీ లేదా ఇతర ప్రలోభాలకు అమ్ముకోకుండా, నిజాయితీ గల మంచి వార్డు సభ్యుడిని ఎంచుకుంటామని ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని, ఓటరుగా నమోదు అయిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని కలెక్టర్ సూచించారు. ఓటు హక్కుపై అవగాహన ర్యాలీలు, కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు వస్తుందని తెలిపారు. ఇప్పటి విద్యార్థులే రేపటి ఓటర్లు అవుతారని, చిన్న వయస్సు నుంచే ఓటు విలువను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డబ్బు, మద్యం, కానుకల ఆశతో ఓటు వేస్తే ఎన్నికల తర్వాత గెలిచిన అభ్యర్థిని వార్డు అభివృద్ధిపై ప్రశ్నించే హక్కును మనమే కోల్పోతామని హెచ్చరించారు. అవసర సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండే, వార్డు అభివృద్ధికి పనిచేసే వ్యక్తికే ఓటు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో "మా ఓటును అమ్ముకోము – స్వచ్ఛందంగా ఓటు వినియోగించుకుంటాం" అనే నినాదంతో బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం

**8, 9 తేదీల్లో జిల్లాలో ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రాలుతప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు**






**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు జిల్లాలో ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హనుమంత రావు తెలిపారు. ఫిబ్రవరి 8, 9 తేదీల్లో జిల్లాలోని భువనగిరి, యాదగిరిగుట్ట, ఆలేరు, పోచంపల్లి, చౌటుప్పల్, మోత్కూర్ మున్సిపాలిటీల పరిధిలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాలు అందుబాటులో ఉంటాయని ఆయన వివరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటూ ఓటర్లుగా నమోదు అయి ఉన్న అధికారులు తప్పనిసరిగా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకునే అధికారులు తమ ఎన్నికల విధి ఆర్డర్, ఓటర్ ఐడీ కార్డు, అలాగే ఫారం-12 ను తీసుకుని సంబంధిత ఫెసిలిటేషన్ కేంద్రానికి హాజరుకావాలని తెలిపారు. అక్కడే పోస్టల్ బ్యాలెట్ జారీ చేసి, అధికారులు సౌకర్య కేంద్రంలోనే వెంటనే ఓటు వేసి, సంతకం చేసిన పోస్టల్ బ్యాలెట్‌ను అదే రోజు అదే కేంద్రంలో సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి అవసరమని కలెక్టర్ హనుమంత రావు అన్నారు.

# ప్రలోభాలకు తావులేకుండా ఓటు వేయాలి

**జిల్లా అదనపు ఎన్నికల అధికారి కె. సతీష్ కుమార్**

**గుండాల (మోత్కూరు,) ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):**

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్ముకోవద్దని జిల్లా అదనపు ఎన్నికల అధికారి కె. సతీష్ కుమార్ స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు లొంగకుండా నైతిక విలువలతో కూడిన ఓటింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లలో అవగాహన కల్పించేందుకు భారీ చైతన్య ర్యాలీ నిర్వహించారు. "నిజాయితీగా ఓటు వేయుదాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం" అనే నినాదంతో మున్సిపల్ కార్యాలయం నుంచి పూలే విగ్రహం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎన్నికల అధికారి కె. సతీష్ కుమార్‌తో పాటు స్పెషల్ ఆఫీసర్ సురేష్ మాట్లాడారు. ఓటును అమ్ముకోవడం అంటే మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకోవడమేనని వారు హెచ్చరించారు. ఓటు అమ్ముకునే సంస్కృతికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని, అప్పుడే సమర్థవంతమైన నాయకత్వం ఏర్పడుతుందని వివరించారు. ప్రతి ఓటరు బాధ్యతగా తన ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మోత్కూర్ హెల్త్ ఆఫీసర్ ఎ. మత్ కుమార్, సిడిపిఓ యామిని, మున్సిపల్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# యూరియా బుకింగ్ మొబైల్ యాప్ ప్రారంభం

**జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: జిల్లాలో రైతులకు యూరియా సరఫరాను పారదర్శకంగా, సులభంగా నిర్వహించేందుకు యూరియా బుకింగ్ మొబైల్ యాప్‌ను రేపటి నుంచి అమలులోకి తీసుకొస్తున్నట్లు జిల్లా వ్యవసాయ రమణారెడ్డి అధికారి తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ నంబర్‌ను ఉపయోగించి సులభంగా లాగిన్ అయి, జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాక్‌ను రియల్‌టైమ్‌లో తనిఖీ చేయవచ్చు. యూరియా బుకింగ్‌కు పట్టాభూమి యజమానులు, ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాదారులు, నాన్‌పట్టా రైతులు, కౌలుదారులు మాత్రమే అర్హులు. రైతుల గుర్తింపును ధృవీకరించేందుకు పట్టా పాస్‌బుక్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వన్‌టైమ్ పాస్‌వర్డ్ పంపబడుతుంది. రిటైలర్లు నివేదించిన రియల్‌టైమ్ స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ విజయవంతమైన తర్వాత రిఫరెన్స్ కోసం ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది. రైతు భూమిలో నమోదు చేసిన సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది. పంపిణీని సమర్థవంతంగా నిర్వహించేందుకు బుకింగులు నిర్దిష్ట విరామాలతో బహుళ విడతలుగా జరుగుతాయి. రైతులు జిల్లాలోని ఏదైనా రిటైలర్ లేదా పీఏసీఎస్ నుంచి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసుకునే సౌలభ్యం ఉంది. అవసరమైతే మొత్తం బుకింగ్ పరిమాణాన్ని విభిన్న రిటైలర్ల నుండి పొందవచ్చు. సాగు ట్యాబ్‌లో ఒకసారి భూమి విస్తీర్ణాన్ని నమోదు చేసిన తర్వాత మార్పులు చేసుకునే అవకాశం ఉండదు. యూరియా బుకింగ్ 24 గంటల పాటు మాత్రమే చెల్లుబాటు అవుతుంది. ఆ గడువులో యూరియాను కొనుగోలు చేయకపోతే, బుకింగ్ స్వయంచాలకంగా రద్దు అయి స్టాక్ మళ్లీ సిస్టంలోకి విడుదల అవుతుంది. రేపటి నుంచే యూరియా కేవలం ఈ యాప్ ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉంటుందని, భౌతికంగా యూరియా పంపిణీ జరగదని జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి స్పష్టం చేశారు.

# మోత్కుర్ లో గులాబీ జెండా ఎగరవేస్తాం

**గుండాల (మోత్కూరు) ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**



మోత్కూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మోత్కూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీలో గులాబీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని నినాదాలతో హోరెత్తించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన సభలో గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని 11 మంది బిఆర్ఎస్ అభ్యర్థులతో పాటు పార్టీ మద్దతిచ్చిన ఒక సిపిఎం అభ్యర్థిని కలిపి మొత్తం 12 వార్డులలోనూ గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. మోత్కూరు మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనులన్నీ బిఆర్ఎస్ పాలనలోనే జరిగాయని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ, ట్యాంక్‌బండ్ నిర్మాణం, డివైడర్లు, స్ట్రీట్ లైట్ల ఏర్పాటు వంటి అభివృద్ధి కార్యక్రమాలు బిఆర్ఎస్ ప్రభుత్వ కృషికి నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గత మూడు సంవత్సరాలుగా రైతులకు రైతు బీమా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకుని టికెట్లు అమ్ముకున్నారని విమర్శించారు. అలాగే తమ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు గురిచేస్తున్నారని, ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలని హితవు పలికారు. కొందరు పోలీసులు కూడా అతిగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తూ.. రెండేళ్ల తర్వాత బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పటికి అందరి సంగతి చూస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా 12 వార్డుల అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ, వారిని ఆశీర్వదించి గెలిపిస్తే మోత్కూరు మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జ్ ధర్మేందర్ రెడ్డి, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు కోమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జంగా శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొనతం యాకూబ్ రెడ్డి, మహేంద్రనాథ్, మాటూరి బాలరాజు, కూరపాటి రాములు, గుండు వెంకట నర్సు, రాములమ్మతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.